ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 07, ఫిబ్రవరి 2025 16 పేజీలు



## కోటి దాటిన రాములోరి హుండి ఆదాయం

భద్రాచలం కల్చరర్, ప్రభాతవార్త

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయములోని ఉండి లెక్కింపు కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగినది. గత సంవత్సరం డిసెంబర్ 31వ తారీఖు నుండి గురువారం ఉదయం వరకు 37 రోజులకు గాను స్వామివారి

2వ పేజీలో...




# ఒంటరి పోరుకు..రెఢీ

గట్టి పోటీ ఇచ్చేందుకు కార్యాచరణ

బీసీలకు ప్రాధాన్యత కల్పించేందుకు కాంగ్రెస్ నిర్ణయం

ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడతామంటున్న ప్రతిపక్షాలు

హామీల అమలు కాంగ్రెస్ గెలుపునకు బాటలు వేస్తాయంటున్నా పార్టీ శ్రేణులు

గ్రామ పంచాయతీల ఏకగ్రీవంపై కాంగ్రెస్ ఫోకస్

### ప్రణాణాళికలు సిద్ధం చేసుకుంటున్న రాజకీయపక్షాలు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని భావించిన వివిధ పార్టీల శ్రేణులు వ్యూహాలను సిద్ధం చేసుకున్నారు. పక్క కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్న తరుణంలో ముందుగా ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ మంత్రులు పేర్కొనడంతో ఒక్కసారిగా వివిధ పార్టీల శ్రేణుల్లో ఆందోళన ప్రారంభమైంది. తిరిగి తమ కార్యాచరణను మార్పు చేసుకుని అందుకు అనుగుణంగా పావులు కదుపుతున్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను వివిధ పార్టీల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆదిపత్యాన్ని చాటుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఎలాగైనా సరే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు గెలుచుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. నోటిఫికేషన్ వెలువడగానే కథనరంగంలోకి దూకేందుకు సిద్ధంగా ఉన్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ తేలాల్సి ఉంది.

2వ పేజీలో...



# సత్తుపల్లిలో వరి విత్తనాల.. కలకలం

ప్రభుత్వం నకిలీ విత్తనాలలను మార్కెట్లో విక్రయించకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఏదో రకంగా రైతులు అలాంటి విత్తనాల బారిన పడే మోసపోవడం తప్పట్లేదనే మండలంలోని రేజర్ల గ్రామంలో వరి విత్తనం నాటిన రైతులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. రైతుల అవసరాలు,బలహీనతలను అలుసుగా తీసుకొని ఇలాంటి విత్తనాలు విక్రయించి కొందరు సొమ్ములు చేసుకుంటున్నారని ఆరోపణలు లేకపోలేదు.

సత్తుపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

### వరి పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

సత్తుపల్లి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నుంచి (ఆర్ఎన్ఆర్) రాజేందర్నగర్ యూనివర్సిటీ రకం వరి విత్తనం15048 మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో గొర్ల అంజిరెడ్డి పులగం అంజిరెడ్డి భీమిరెడ్డి నర్సిరెడ్డి తదితర రైతులు పై వరి విత్తనాన్ని నాటిన అతి తక్కువ రోజులలోనే

2వ పేజీలో...






# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఫిబ్రవరి 6 – ప్రభాతవార్త:

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు



5వ పేజీలో...

# ఘనంగా ప్రారంభమైన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్2025

**- క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి**

**- ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**







*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:* జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ అయిన హేమచంద్రపురంలో ఉన్న పరేడ్ మైదానం, క్రీడా మైదానం నందు ఈ రోజు జిల్లా పోలీసుల యాన్యువల్ స్పోర్ట్స్ మీట్2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు. అనంతరం యానిమల్ స్పోర్ట్స్ మీట్ ఫ్లాగ్ ను ఎస్పీ



ఆవిష్కరించారు. భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్‌తో కలిసి ఎస్పీ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించాలని విజ్ఞప్తి చేసిన తర్వాత ఎస్పీ జిల్లా యాన్యువల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించడం జరిగింది. అనంతరం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ గారు మాట్లాడుతూ... జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్యం తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని అన్నారు. విధుల నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి ఆటవిడుపు,



మానసికొల్లాసం కొరకు ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలలో ఆసక్తిగల పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎ ా ల ్లొ ం ట ా ం ్ని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్, కబడ్డీ, షటిల్ బాడ్మింటన్, అథ్లెటిక్స్, 5 కిలోమీటర్ల పరుగు పందెం వంటి క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్టింగ్ స్పిరిట్ తో ఆడాలని అన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ తమ శారీరక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి మరియు మానసికోల్లాసానికి ఏర్పాటుచేసిన ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ పేరెడ్ ఏర్పాట్లను అద్భుతంగా తయారుచేసిన అధికారులను అభినందించారు. అనంతరం ముందుగా హోంగార్డ్స్ టీమ్, పాల్వంచ సబ్ డివిజన్ మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్ ను టాస్ వేసి ఎస్పీ ప్రారంభించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ టీం, ఇల్లందు సబ్ డివిజన్ టీమ్ ల మధ్య ఉత్కంటభరీతంగా జరిగిన క్రికెట్ మ్యాచ్ ను తిలకించారు.

# రైతులను మోసం చేసిన లక్కినేనికి మద్దతు తెలుపుతారా..

*ఇల్లందు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:* టేకులపల్లి మండలంలోని ఆదివాసి, గిరిజన రైతులను మోసం చేసిన బిఆర్ఎస్ నాయకుడు లక్కినేని సురేందర్ కు ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, బానోత్ హరిప్రియ మద్దతు తెలుపుతారా అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, దొడ్డ డానియల్, పులి సైదులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గిరిజన రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టడమే కాకుండా విత్తన కంపెనీలకు వత్తాసు పలుకుతూ రైతులను తీవ్రంగా మోసం చేసిన వ్యక్తి లక్కినేని సురేందర్ కాదా అని ప్రశ్నించారు. విసిగి వేసారి పోయిన రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రోద్బలంతో కేసులు నమోదు చేసినట్టు తప్పుడు ప్రచారం చేయడం బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు తగదని హితవు పలికారు. నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై పిడి ఆక్ట్ పెట్టాలని గత ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విషయం మీకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. తామేదో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచేందుకు లక్కినేని సురేందర్ ను కేసుల్లో



ఇరికించినట్టు వారు ఆరోపించడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. ఇదే లక్కినేని సురేందర్ గతంలో టేకులపల్లికి చెందిన ఓ గిరిజనడి పేరుపై ట్రెకర్ లోన్ లో వచ్చిన వాహనాన్ని తీసుకుంటే అతనిపై కేసు పెట్టించిన విషయం మాజీ ఎమ్మెల్యే హరిప్రియకు గుర్తు లేదా అని అన్నారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హరిప్రియ వెంట ఉన్న లక్కినేని సురేందర్ కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తే పదివేల ఓట్ల మెజార్టీ తగ్గిందని, అదే 2023 ఎన్నికల్లో అతను కాంగ్రెస్ పార్టీలో లేకపోవడంతో టేకులపల్లి మండలంలో కోరం కనకయ్యకు పదివేల ఓట్ల మెజార్టీ పెరిగిన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. అతను ఏదో పెద్ద నాయకుడుగా చిత్రీకరిస్తూ, కాంగ్రెస్ పార్టీని నిందించడం ఇకనైనా మానుకోవాలని వారు తెలిపారు. గిరిజన రైతులను మోసం చేసిన వ్యక్తికి మద్దతు ఇవ్వడం సరికాదని, మోసపోయిన గిరిజన రైతులకు న్యాయం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. ఇక చరిత్రను మరిచిపోయిన హరి ప్రియ ఒక విషయం గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి స్వార్థ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీలో చేరి భూ, ఇసుక దందాలు, అక్రమాలు చేసిన ఫలితంగా గత ఎన్నికల్లో ప్రజలు మీకు సరైన గుణపాఠం చెప్పారన్నారు. ఈ విషయాలన్నీ మర్చిపోయి రాజకీయ ప్రయోజనాల కోసం, గిరిజన రైతులు మోసపోయిన విషయాన్ని పక్కనపెట్టి, కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం విచిత్రంగా ఉందన్నారు. ఇదే విధంగా మీరు వ్యవహరిస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి మీకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అనసూయ, నాయకులు సుదర్శన్ కోరి, జాఫర్, స్వరూప తదితరులు ఉన్నారు.

# యువత గ్రామీణ స్థాయి నుండి జాతీయస్థాయికి ఎదగాలి

## సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త* యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా పోలీస్‌శాఖ అధ్వర్యంలో మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగాస్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ పి.లోకేష్ అద్వర్యంలోనిర్వహించి మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను డిఎస్పి కె.రాజశేఖర్‌రాజుతో కలిసి అయన ప్రారంభిచారు. ఈ సందర్భంగాసబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్ మాట్లాడుతూ సమాజ అభివృద్దిలో యువత పాత్ర కీలకమని, దానిని గుర్తించకుండా సెల్‌ఫోన్ సర్వస్వమంటూ పెడదారిలోపయనిస్తున్న యువను సన్మార్గంలో నడిపించేలా చేయడమే మిషన్ పరివర్తన్ లక్ష్యమన్నారు. డిఎస్పి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు, శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. క్రీడల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ నాగార్జున, ఎస్ఐలు సైదిరెడ్డి, చల్లా శ్రీనివాస్‌యాదవ్, ఎఎస్ఐలు మట్టయ్య, శ్రీనివాస్, బిక్షం, ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, హెడ్‌మాస్టర్ ధర్మానాయక్, రాష్ట్రఉత్తమ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత నాయక్, పిడిలు కట్టెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, కె.మనోహరి, ఎన్.సావిత్రి, షహీద్, రమేష్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పెద్దగోపతిలో విషాదం.. ట్రాక్టర్ బోల్తాపడి ఒకరు మృతి..

*.కొణిజర్ల ఫిబ్రవరి 06 ప్రభాత వార్త :* మండల పరిధిలో గల పెద్దగోపతి గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందిన విషాద ఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు,





పోలీస్ వారు తెలిపిన వివరాలు ప్రకారం పెద్దగోపతి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తడికమల్ల దానియేలు తనయుడు తడికమల్ల రవి (వయసు 35)తన సొంత టాక్టర్ వేసుకొని తన పొలం దున్నుటకు వెళుతుండగా మార్గమధ్యలో సాగర్ కాలువ పైనుండి ప్రమాదవశాత్తు కాలువలో పడిపోవడంతో అతనిపై అదే ట్రాక్టర్ టైర్ ఎక్కడం, కాలువ పూర్తిస్థాయిలో నిండి ప్రవహిస్తూ ఉండడం తద్వారా ఆ నీటిలో మునిగి ఊపిరాడక ప్రాణాలు వదిలినాడని తెలిపారు. ఇట్టి సమాచారం పోలీస్ వారికి సమాచారం అందించగా వారు వచ్చి ఘటనస్థలిని పరిశీలించి, ఘటనకు గల కారణాలు అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని స్థానిక కొణిజర్ల ఎస్సై జి సూరజ్ తెలిపారు. విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కొనిజర్ల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాత సుధాకర్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి, మంచి కార్యకర్తను కోల్పోయామని అతని సేవలను కొనియాడి, వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతునికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉండగా, వారి కుటుంబానికి ప్రజాసేవలో ఉంటూ ఆపదలో సాయం చేసే వారి కుటుంబ సభ్యుడే ట్రాక్టర్ ప్రమాద వారిని పడే మృతి చెందటంతో కుటుంబ సభ్యులు, బంధువులు రోధనలు మిన్నంటి చివరికి పెద్దగోపతి గ్రామమే బోరున వినిపించినట్లైది.

## సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త* సంస్థాన్‌నారాయణపురం మండల మాల మహానాడు కమిటీ ఆద్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయాలను నిరసిస్తూ గురువారం సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో రాస్తారోకో నిర్వహించిన అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే మాలల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మల్లేశం, శంకరయ్య, గాలయ్య, నర్సింహా, సతీష్ తదితరులున్నారు.

## విద్యార్థులకు అండగా నిల్చిన జిల్లా కలెక్టర్ హన్మంతరావు

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



పేదింటి సరస్వతీ పుత్రుడికి కష్టాలల్లో నేనున్నానని అతడిని చేరదీసి బరోసా కల్పించిన జిల్లా కలెక్టర్ హన్మంతరావు తన మానవత్వాన్ని వ ం ం ో న ా రి చాటుకున్నారు. మండలంలోని శేరిగూడెంకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన భరత్ చంద్ర తండ్రి చనిపోవడంతో తల్లి అనారోగ్యంతో బారిన పడటంతో తీవ్ర ఇబ్బందులకు గురైతున్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వైనం నారాయణపురంలో చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న భరత్ చంద్రను కలిసి బరోసా కల్పించారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపర్చాలని విద్యార్థిని కోరారు. అందుకు సై అంటూ కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. తాను పోలీస్ ఆఫీసర్ కావాలని ఉందని, తమ ఇంటికే ఓ జిల్లా కలెక్టర్ రావడం తనకెంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ రాక తనలో మరింత ఆత్మస్థైర్యం నిందిందన్నారు. కాగా పేద కుటుంబానికి అండగా నిల్చిన కలెక్టర్ హన్మంతరావును గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ



నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో ప్రతి విద్యార్థులకు మాత్రలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమాధ్యం నివారించవచ్చు, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసి జిల్లాలోని విద్యార్థులందరికీ మాత్రలను అందివ్వాలి అన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు మాత్రలు అందించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి వయసుల వారీగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో 3,36,212 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల వారు ఉన్నారని ఆయన తెలిపారు. వారి అందరికీ మాత్రలు అందించాలని తెలిపారు. ప్రత్యేక షెడ్యూల్ ని ఏర్పరచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందివ్వాలి అన్నారు. ప్రజలకు అల్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కళా జాత బృందాలు, మహిళా సమాఖ్యల ద్వారా విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 10వ తేదీన మాత్రలు తీసుకొని వారికి 17వ తేదీన మాప్ ఆఫ్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు అన్ని విద్యార్థులకు మాత్రలు అందేలా చూడాలని, అనంతరం నివేదికలు సమర్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నులిపురుగుల నిర్మూలనకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఓ రవిబాబు, మహిళా, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనా, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూయ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

చౌటుప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ముందస్తు జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.యాదయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని దివీస్ పరిశ్రమలో కంపెనీ ఉద్యోగులకు, సిబ్బందికి రోడ్డు ప్రమాదాల నివారణపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ జనరల్ మేనేజర్ బి.బాలకిషోర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు సంపూర్ణ అవగాహణ కలిగి ఉండాలన్నారు. రోడ్డు దాటే సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ బి.జంగయ్య, దివీస్ ఉద్యోగులు కె.శివప్రసాద్, భద్రతా విభాగం అధికారులు కె.ఉమ మహేష్, ఎల్.రంగారావు, దివీస్ ఉద్యోగులు తదితరులున్నారు.

## కెరీర్ గైడెన్స్ పై సంపూర్ణ విశ్లేషణ



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోగల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల సిద్ధపాటు. పదో తరగతి ప్రాముఖ్యత పదవ తరగతి అనంతరం ఉండే సకల చదువులు, ట్రైనింగ్ ల గూర్చి పూర్తి అవగాహనను ఎంఈవో, హెచ్ఎం ప్రభుదయాల్ కల్పించారు. ప్రతి వ్యక్తి విద్యా జీవితంలో పదో తరగతి మొదటి మైలురాయి వంటిది కావున పూర్తి శ్రద్ధ శక్తులతో ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధపడితే మంచి ఫలితాలు వాటంతట అవే వస్తాయన్నారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల దీవెనలతో వారి ఆశలను వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా ఇష్టమయ్యే రీతుల్లో కొద్దికాలం శ్రమిస్తే అద్భుత ఫలితాలను సులభంగా సాధించవచ్చన్నారు. కెరీర్ గైడెన్స్ వివరణను ఫ్లో చార్ట్ ద్వారా విశ్లేషించారు. పాఠశాలలో ప్రత్యేకంగా అందించిన స్టడీ మెటీరియల్, రోజువారి ప్రత్యేక ప్రశ్నలను అర్థం చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రభావాలకు, ఆవేశాలకు లోను కాకుండా మనో నిబ్బరంతో స్థిర నిశ్చయంతో చదవాలన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో తరగతి ఇంచార్జి టీచర్లు, సబ్జెక్టు టీచర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు వేతనాలు అందేలా చూడాలి

**- ఎమ్మెల్యేను కోరిన పంచాయతీ కార్మికులు**



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:

ఉమ్మడి లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీలో పనిచేయుచున్న పంచాయతీ వర్కర్స్, సిబ్బంది జీతాల విషయంలో గురువారం కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఉమ్మడి లక్ష్మీదేవిపల్లి పంచాతయీలోని ఆరు గ్రామ పంచాయతీల వర్కర్స్, సిబ్బంది అంతా ఎమ్మెల్యేకు తమ గోడును వెలిబుచ్చారు. తమ జీతాల గురించి, ఇతర సమస్యల పైన సానుకూలంగా స్పందించి పంచాయతీరాజ్ మంత్రి సీతక్కతో ఫోన్‌లో మాట్లాడడం జరిగిందని. అదే విధంగా అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో మీ గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యలను ప్రశ్నించడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారి,జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ కమిషనర్ తో కూడా మాట్లాడతానని చెప్పడం జరిగింది.

## నూతన కమిటీని పరిచయం చేసిన రజాక్

రుద్రంపూర్, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీ. కే. ఓ. సి . వి లో ఐ ఎ న్టి య ు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్ టియుసి నాయకులు విప్లవ కుమార్‌కి బ్రాంచ్ సెక్రెటరీ వచ్చిన సందర్భంగా జి.కే. ఓ.సి, మేనేజర్‌కు పరిచయం చేయడం జరిగింది. అలాగే వి.కే.ఓ.సి, ఎప్పుడు ప్రారంభిస్తారని, త్వరగా ప్రారంభించే విధంగా చూడాలని త్వరగా వీ.కే ఓ సి, వచ్చినట్లయితే ఉద్యోగులకున్న సమస్యలు తొలిగిపోతాయని అన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి నాయకులు మేనేజర్‌తో చర్చించడం జరిగింది. తనకు బ్రాంచ్ సెక్రటరీ పదవి ఇచ్చినందుకు ఈ ఐఎన్టిఈసి అధినాయకత్వం సంజీవరెడ్డి, జన ప్రసాద్, త్యాగరాజు, రజాక్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి గోపు కుమార్ స్వామి, ట్రెజరర్ భీముడు, బ్రాండ్ సెక్రటరీ విప్లవ కుమార్, కనకం కుమార్ స్వామి, వసంత్ కుమార్, దుర్గా సింగ్, రెహమాన్, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని దీప్తి వర్షిత

**- అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:

ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ( ఎల్టా ), తెలంగాణా ఎస్ సి ఈ ఆర్ టీ సంయుక్తంగా ఇటీవల భద్రాద్రి జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంగ్లీషు ఒలింపియాడ్, వక్తృత్వ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో బాబుక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న దీప్తి వర్శిత వక్తృత్వ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం విజేతగా నిలిచింది.జనవరి 31 న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడ పాల్గొని ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ విద్యార్థినిని అభినందించారు. గురువారం హనుమాన్‌బస్తీలో ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనటానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్‌ను పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు, ఎల్టా సంఘము జిల్లా అద్యక్షుడు షేక్ దస్తగిరి కలిసారు . ఆంగ్ల భాష లో ప్రతిభ కనబరిచిన దీప్తి వర్షిత గురించి కలెక్టర్ కు వివరించారు. ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా అన్ని పోటీల్లో పాల్గొని మరింతగా రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సావిత్రి , రవికుమార్ విద్యార్థిని సంరక్షకుడు జాన్ విక్టర్ పాల్గొన్నారు

## విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:

విద్యరంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ మాజీ అధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు అన్నారు. కొత్తగూడెంలోని రైటర్ బస్తి ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో జరిగిన పి డి ఎస్ యు ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) కొత్తగూడెం పట్టణ నాయకులు పి.వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ... విద్యారంగం అనేక సమస్యలతో సతమతమవుతుందని విద్యా రంగంలో నెలకొని ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిఫ్ లను కూడా పెంచాలని ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలను తయారు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ పట్టణ నాయకులు రఘు,వెంకటేష్,చరణ్,సతీష్,శశి కుమార్,దీపక్,నితీష్ కుమార్,వెంకటేశ్వర్లు,జస్వంత్,అరుణ్,వేణుగోపాల్,కళ్యాణ్ పాల్గొన్నారు.

# సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం

**- సంస్థ మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది**

**- కొత్త మైన్‌లు లేవు... కార్మికుల సమస్యలు పరిష్కారం కావట్లేదు**

**- ప్రభుత్వం, యాజమాన్యం ప్రైవేటీకరణను అడ్డుకోవాలి**

**- విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**




*కొత్తగూడెం, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా, గుండెకాయగా ఉన్న సింగరేణికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, లక్ష మందితో కళకళలాడే సింగరేణి నేడు కళ తప్పిందని, సింగరేణిలో రాజకీయ జోక్యం రోజురోజుకు మితిమీరిపోతోందని ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం కొత్తగూడెం బాబు క్యాంపు లోని సీపీఐ కార్యాలయంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా, గుండెకాయగా ఉన్న సింగరేణికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, లక్ష మందితో కళకళలాడే సింగరేణి నేడు కళ తప్పిందన్నారు. కొత్త మైన్స్ రాకపోగా, ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా సింగరేణి ప్రాంతంలో ఉన్న బొగ్గ బ్లాకులను సింగరేణికి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం గట్టిగా నిలబడడం లేదని, సింగరేణిని కాపాడుదామనే ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. కేవలం లాభం కోసమే ప్రయత్నిస్తున్నారని, సింగరేణి ప్రాంతంలో సింగరేణి మనుగడకే ప్రశ్నార్థకంగా ప్రభుత్వం యాజమాన్యం తీరు ఉన్నదన్నారు. సంస్థ తన బొగ్గు ఉత్పత్తి అంశాన్ని పక్కన పెట్టి ప్రభుత్వ సూచనల మేరకు లాభాలే లక్ష్యంగా సోలార్, విండ్ పవర్, ఐరన్‌ఓర్ ఉత్పత్తుల పట్ల దృష్టి పెట్టి ఇతర రాష్ట్రాల్లో పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నదని దీంతో సింగరేణి ఉనికే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. సంస్థలో ఎంతో కాలంగా పనిచేసి శ్రమించిన కార్మిక కుటుంబాలకు ఎటువంటి ప్రత్యామ్నాయం చూపించకుండా దౌర్జన్యంగా వెళ్ళ గొడుతున్నారని, ఇదేమైనా దిక్కులేని రాష్ట్రమా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు నికృష్టంగా ఉన్నాయని తెలిపారు. సింగరేణి సిఎండి బలరాం మంచివాడే అయినా ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం నడుచుకుంటున్నారని, సింగరేణిలో గత ప్రభుత్వం లాగే రాజకీయ జోక్యం పెరిగిపోయిందని తీవ్రంగా విమర్శించారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ.. సింగరేణి నేడు త్రిశంకు స్వర్గంలో ఉన్నదని, అసలు దీనికి బాధ్యులు ఎవరూ లేని పరిస్థితి ఉన్నదని విమర్శించారు. సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు ముందుగా అనే ఎక్స్టెన్షన్ ఇవ్వాల్సి ఉండగా గత రెండు నెలలుగా ఎక్స్టెన్షన్ రేపు రేపు అనుకుంటూ కాలయాపన చేశారని, డైరెక్టర్స్ గా ఉన్నవాళ్లకు ఎక్స్టెన్షన్ ఇవ్వలేదు, కొత్త వారికి ఇంటర్వ్యూ జరగలేదని, ఇవాళ సింగరేణిలో డైరెక్టర్ లేరని విమర్శించారు. సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక హక్కుల కోసం సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కేంద్ర కమిటీ నాయకులు, వివిధ బ్రాంచిల కార్యదర్శులు ఏం వెంకటస్వామి, మిర్యాల రంగయ్య, కె సారయ్య, వై వి రావు, మద్ది ఎల్లయ్య, బాజీ సైదా, వంగ వెంకట్, వై రాంగోపాల్, అక్బర్ అలీ, వి మల్లికార్జున్ రావు, రాజారత్నయ్య, జి వీరాస్వామి, రమణమూర్తి, నజీర్ అహ్మద్, పోశం రవీందర్, మల్లేష్ సుధాకర్, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి సదన్ కేంద్రంను సందర్శించిన జడ్జి జి.భానుమతి

*కొత్తగూడెం లీగల్, - ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రం సమీపంలోని విద్యానగర్ కాలనీ, కొత్తగూడెం లో ఉన్న శక్తి సదన్ కేంద్రంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి గురువారం సందర్శించారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆశ్రయం, ఆహారం, దుస్తులు, వైద్యం, సంరక్షణ వంటి ప్రాథమిక అవసరాల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని న్యాయమూర్తి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మహిళలు, బాలికలకు న్యాయ సహాయం మరియు మార్గదర్శకత్వం కల్పించి వారికి పూర్తి భరోసా కల్పించాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి నిరాధారణకు గురిఅయిన బాలికల సమస్యలను తెలుసుకొని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం వన్ స్టాప్ సఖి సెంటర్ మరియు చమన్ బస్తి కొత్తగూడెంలో ఉన్న జ్యోతి అనాధాశ్రమంను సందర్శించి అక్కడ వృద్ధులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. కొంత నిత్యావసర సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు, శక్తి సదన్ నిర్వాహకులు, పారాలీగల్ వాలంటీర్ బి. రాజమణి పాల్గొన్నారు.






# క్రీడలతో మానసిక ఉల్లాసం

**- కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:*
క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆటలు మనోధైర్యంతో పాటు శరీర దృఢత్వం కూడా ఉంటుందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. ఈ నెల 9 వరకు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరగనున్న సుధాకర్ రెడ్డి మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇంటరనేషనల్ బ్యాట్మింటన్ కోచ్ గుజ్జుల సుధాకర్ రెడ్డి మోమోరియల్ పేరిట వరుసగా పదో రాష్ట్ర స్థాయి బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పోటీలను నిర్వహిస్తున్న సావిత్రి సుధాకర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాడ్మింటన్ పోటీల నిర్వాహకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.







**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



*ములకలపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వేముకుంట ప్రాథమిక పాఠశాలను సందర్శించి మాట్లాడారు. గత ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, పాఠశాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి ఏండ్లు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు కొన్ని పాఠశాలల్లో కనీస త్రాగునీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనేక పాఠశాలల్లో నేటికి ప్రహరీ గోడలు లేవని వర్షాకాలం వస్తే పాఠశాలలు చెరువులను తలపించేలా నీటిలో ఉంటున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలకు నిధులు మంజూరి చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోయం వీరాస్వామి, దేవేందర్, రాఘవయ్య, రాజమ్మ, రాఘవమ్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ జీఎం రవిప్రసాద్‌కు సన్మానం



*రుద్రంపూర్, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:*
ఈ నెల 28న పదవి విరమణ పొందుతున్న జిఎం (మార్కెటింగ్) డి. రవి ప్రసాద్‌కు జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛంతో, శాలువాలతో కొత్తగూడెం ఏరియా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అధికారులు, జిఎం కార్యాలయంలోని అధికారులందరూ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కొత్తగూడెం జిఎం మాట్లాడుతూ... జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) కంపెనీలో 1985 సంవత్సరంలో మైనింగ్ అధికారిగా అపాయింట్మెంట్ అయి వివిధ పదోన్నతులు పొందుతూ జి.ఎం. (మార్కెటింగ్)గా ఉద్యోగ విరమణ పొందుతున్నారని వారు కంపెనీకి చేసిన సేవను గురించి కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా ఎస్.ఓ.టు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, పద్మావతి ఖని ఏజెంట్ బి రవీందర్, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీరమేష్, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహాను, డీజీఎం(పర్సనల్) బి.శివకేశవరావు, ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఎస్ ఓ ఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, ఇంచార్జ్ పర్చేస్ డిపార్ట్మెంట్ బి.మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, ఐటీ మేనేజర్ శేషశ్రీ, ఇంచార్జ్ ఆర్.సి.హెచ్. పి ఎస్.కే. కరిముల్లా, ఇంచార్జ్ మైన్స్ రెస్క్యూ స్టేషన్ అనంతరామయ్య, ఏరియా స్టేట్స్ ఆఫీసర్ బి.తౌర్య, మేనేజర్ జీకే ఓసి రామచంద్ర మురళి, అధికారులు మధుకర్, మధుసూదన్, వి.శ్రీనివాసరావు మరియు ఇతర అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలతో వెళ్తున్న వాహనాలు

# ప్రమాదాలకు ప్రాణాలు పోగొట్టుకుంటున్నకూలీలు

***బోనకల్, ప్రభాతవార్త :***

మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై అనుమతి లేకుండా మితిమీరిన వేగంతో పరిమితికి మించి వ్యవసాయ కూలీలను ఎక్కించుకొని ఇష్టానుసారంగా తిరుగుతున్న ఆటోలు,టాటా ఏ సి ల పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అతివేగంగా వెళ్లడంతో ప్రజల ప్రాణాలకు రక్షణలేకుండా పోతోందని మండల ప్రజలు అంటున్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిబంధనల మేరకు ఆటోలు, ఇతర వాహనాలు నడిపేందుకు ఆర్టీవో కార్యాలయం నుంచి లైసెన్సులు పొందాలి. లైసెన్సులు లేకున్నా ఆటోలు, ఇతర ట్రాన్స్ పోర్ట్ వాహనాలు ట్రాక్టర్లు నడుపుతున్నందున రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నిత్యం చింతకాని మండలం నుంచి బోనకల్ మండల కేంద్రం మీదుగా అనేక వాహనాలు ఆంధ్ర ప్రాంతానికి పరిమితికి మించి వ్యవసాయ కూలీలను రవాణా చేస్తున్నారు. ప్రయాణికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవటం పట్ల మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి జిల్లా, ఇతర మండల కేంద్రాలకు బస్సులు వెళ్లలేకపోవడంతో ప్రతిరోజు పదుల సంఖ్యలో ప్రజలు ఆటోల మీద ఆధారపడి ప్రయాణం సాగిస్తున్నారు. ఉదయం సాయంత్రం సమయంలో రద్దీ ఎక్కువగా ఉండడంతో ఆటోడ్రైవర్లు ఇష్టారాజ్యంగా టాటా ఏసీ ట్ర్యాలి ఆటోలు వ్యవసాయ కూలీలను పరిమితికి మించి ఎక్కించుకొని అతివేగంతో వెళుతుండడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. జనవరి 30వ తేదీన గురువారం చింతకాని మండలంలోని





నాగులవంచ ,బోనకల్ మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామాల మధ్య ఉదయం ఖమ్మం కాలేజీకి వెళుతున్న ముగ్గురు విద్యార్థులను నాగులవంచ నుండి బోనకల్ వైపు వ్యవసాయ కూలీలతో వెళుతున్న అశోక్ లై లాండ్ ట్రాలీ ఆటో ఢీకొనడంతో ఒకరికి కాలు విరకగా ఇద్దరు విద్యార్థులకు గాయాలైన సంఘటన చోటుచేసుకున్నది. అదేవిధంగా మరుసటి రోజు జనవరి 31న శుక్రవారం బోనకల్ మండల కేంద్రంలో 24 మందిని ఎక్కించుకొని వ్యవసాయ కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తాపడడంతో ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ వరమ్మ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. అదే ప్రమాదంలో ఒక మహిళకు కాలు పూర్తిగా విరిగిపోగా, మరో మహిళకు వెన్నుపూస ఎముకలు విరిగిపోయాయి. మిగతా వారికి బలమైన గాయాలు అవడంతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. పెరుగుతున్న ప్రమాదాలు అనుభవం, లైసెన్సు లేకుండా ఆటోలు నడపటంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. నిబంధనల ప్రకారం 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే ఆటోలు నడపాలి. అయితే ఇక్కడ మైనర్లు సైతం ఆటోలు, టాటా ఏసీలు, ట్రాక్టర్లు నడుపుతున్నారు. ఫలితంగా తరుచూ ప్రమాదాలు జరగుతున్నాయి. ఉదయం, సాయంత్రం సమయంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అదేవిధంగా ఆటోలు డ్రైవర్లు మితిమీరిన వేగంతో నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆటోలో డ్రైవర్‌ల పక్కన కూర్చుని ప్రయాణించేందుకు అనుమతి లేదు. కాగా డ్రైవర్ సీట్లో డ్రైవర్‌తో పాటు ముగ్గురు కూర్చుని ప్రయాణం చేస్తున్నారు. అదేవిధంగా టాటా ఏసీ ర్యాలీ ఆటోలలో ట్రాన్స్పోర్ట్ రవాణా చేయాలి తప్ప, జనాన్ని ఎక్కించడానికి అనుమతి లేకపోయినా వారి ఇష్టరాజ్యంగా వివిధ గ్రామాలనుంచి నిత్యం అనేక మంది ప్రజలు కూలీ పనులకు గూడ్స్ వాహనాలు అయిన టాటా ఏస్, ట్రాలీలలో ట్రక్కులలో సుమారు 30 నుంచి 50 మంది వరకు ప్రయాణం సాగిస్తూ ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో ప్రమాదం జరిగితే భాద్యత ఎవరిది అని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ప్రజల అవసరాలను వాహనదారులు సైతం ఆసరాగా చేసుకుంటున్నారు. ఇప్పటికైనా పోలీస్, రవాణా శాఖల అధికారులు స్పందించి అనుమతి లేకుండా ప్రయాణికులను కూలీలను తరలిస్తున్న వాహనాలను నియంత్రించి వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కేంద్ర బడ్జెట్ లో కార్మికులకు తీవ్ర అన్యాయం

## .. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా

***బోనకల్, ప్రభాతవార్త:***

అంతర్జాతీయ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పటికీ, ఆ ధరలకు అనుగుణంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించకుండా కేంద్ర ప్రభుత్వం మన దేశ వాహనదారుల నుంచి 16 లక్షల కోట్ల అదనపు ఆదాయం పొందిందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వలన సామాన్యులు, కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. మండల కేంద్రంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం కేతినేని నాగేశ్వరరావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పెట్టుబడుదారుల, కార్పోరేట్ దారులకు ఉపయోగమే తప్ప దేశ ప్రజలకు ఏరకంగాను ఉపయోగము కాదన్నారు. ఢిల్లీ, బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆ బడ్జెట్ ను ప్రవేశపెట్టినట్లు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. మధ్యతరగతి వర్గాలకి కొద్దిగా ఉపసనం కలిగింది తప్ప, ఎవరికీ ప్రయోజనం లేని బడ్జెట్ అని విమర్శించారు. విద్య, వైద్య రంగాలకు బడ్జెట్లో కేటాయింపులు పెంచకుండా ఉన్నవాటిని యధావిధిగా ఉంచారని, దీనివలన ఆ రంగాలకు కోత విధించారని విమర్శించారు. దేశ ప్రజలకు అత్యధికంగా ఉపయోగపడే ఈ రంగాలకు బడ్జెట్ లో నిధులు పెంచలేదన్నారు. వ్యవసాయరంగా అనుబంధం వాటికి కూడా నిధులు కేటాయించలేదన్నారు. ఉపాధి రంగానికి నిధులు కేటాయించకుండా దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచినప్పుడు ఎందుకు పెంచారని ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీస్తే అంతర్జాతీయ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని, అందువల్లనే ధరల పెంచామని కేంద్ర ప్రభుత్వం చెబుతదని, మరి వాటి ధరలు తగ్గినప్పుడు ధరలు ఎందుకు తగ్గియటం లేదని ఆయన ప్రశ్నించారు. భారతదేశంలో అత్యున్నత ఎల్ఐసి రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు విదేశీ సంస్థలకు 100 శాతం పెట్టుబడుల అనుమతి ఇవ్వటం పట్ల తీవ్రంగా వ్యతిరేకించారు. దీనివల్ల దేశ ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు, కార్మికులకు ఉపయోగపడే ఏ రంగానికి కేంద్ర ప్రభుత్వం నిధులు బడ్జెట్ లో కేటాయించలేదన్నారు. బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా పథకాలను ఎలా అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలకు బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా, అవి నష్టాలు రావటానికి ప్రభుత్వమే కారణమై చివరకు నష్టాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్రలో భాగమన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో 12 లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని రైతాంగం దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని విమర్శించారు. 5 లక్షలఆదాయం వరకే జీరో టాక్స్ ఉంటుం దని, ఆరు లక్షల ఆదాయం దాటితే టాక్స్ విధిస్తుందని విమర్శించారు. దేశంలో అత్యధిక ప్రజల వినియోగించే వస్తువులపై జీఎస్టీ విధిస్తున్న కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఎందుకు జీఎస్టీ విధించడం లేదని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ కూడా జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గతంలో అంతర్జాతీయ మార్కెట్ లో పెట్రోల్, డీజిల్ డాలర్ తో భారతదేశం వ్యాపార లావాదేవీలు జరిగాయని, అయితే రష్యా 30 శాతం తక్కువ ధరతో క్రూడ్ ఆయిల్ ను ఇండియా కరెన్సీ రూపంలోనే ఇస్తుందని తెలిపారు. దీనివలన దేశానికి ఎంతో ఆదాయం ఆదా అవుతుందన్నారు. కానీ పెట్టుబడుదారులు తక్కువ ధరకు క్రూడ్ ఆయిల్ ను దిగుమతి చేసుకొని ఆ తర్వాత పెట్రోల్, డీజిల్ లను తక్కువ ధరకు విదేశాలకు అమ్ముకుంటుందని విమర్శించారు. సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడారు. ఈ సమావేశంలో బంధం శ్రీనివాసరావు, మర్రి తిరుపతిరావు, జొన్నలగడ్డ సునీత, పసుపులేటి నరేష్, దోప్పకొరివి వీరభద్రం, పిల్లలమర్రి వెంకట అప్పారావు, దొండపాటి సత్యనారాయణ, తెల్లాకుల శ్రీనివాసరావు, కారంగుల చంద్రయ్య, చిట్టిమోదు నాగేశ్వరరావు, తుళ్లూరు రమేష్, కేతినేని నాగేశ్వరరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, గుగులోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# ఎల్ఆర్ఎస్ స్కీం ఫీజు చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోండి: కమిషనర్

***మధిర ఫిబ్రవరి 6 ప్రభాతవార్త***

రాష్ట్ర ప్రభుత్వం 2020లో ల్యాండ్ రెగ్యులైజేషన్ స్కీమ్ (ఎల్. ఆర్. ఎస్) కింద రూ.1వేయి చెల్లించి దరఖాస్తు చేసుకొన్న వారు నిర్దేశిత ఫీజు చెల్లించి తగిన ఉత్తర్వులు పొందాలని మధిర మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ కోరారు. 2020లో నాటి ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ కింద రెగ్యులరైజేషన్కు అవకాశం కల్పించడంతో దరఖాస్తు చేసుకున్న వారిలో 4276 అప్లికేషన్లను క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఫీజు ఎంత చెల్లించవలెనో సంబంధించిన దరఖాస్తుదారుల సెల్ ఫోన్ లకు సమాచారం పంపడం జరిగినదని తెలిపారు. ఈ2020సంవత్సరంనకు సంబంధించిన లిళిలీ స్కీము మార్చి 2025 నాటికి ముగియనున్నందున లిళిలీ కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరి సంబంధించిన ఫీజులు త్వరితగతిన చెల్లించి వాటికి తగు ఉత్తర్వులను పొందగలరని తెలియజేయచేయడం జరుగుతున్నదని కమిషనర్ తెలిపారు. ఇతర వివరాలకు మధిర పురపాలక సంఘ కార్యాలయం నందు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగినది. అట్టి సెల్ నందు దరఖాస్తుదారులకు కావలసిన సమాచారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఇంటి పన్ను నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించండిమధిర మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు 202425 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న తరుణంలో 202425 ఈ ఏడాదికి సంబంధించిన ఇంటి పన్నులు, పంపు పన్నులు, ట్రేడ్ లైసెన్సు ఫీజులు బకాయి ఉన్న యజమానులు వెంటనే చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ కోరారు.

# పేదలు, కష్టజీవులు కార్మికుల పార్టీ సీపీఐ



***పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:***

పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. గురువారం మండల పరిధిలోని కారెగట్టు, సారకల్లు గ్రామాలలో సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విశ్వనాథం మాట్లాడుతూ... అర్హులైన పేదలందరికీ షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు గ్యారెంటీ అమల కోసం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ప్రకటించిన అర్హత జాబితాలో సాంకేతిక కారణాలతో అనేక మంది పేదలకు ఇంద్రమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాల జాబితాలో పేర్లు రాలేదని అన్నారు. అధికార యంత్రాంగం నిష్పక్షికతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా సర్వే చేపట్టాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందెందుకు సీపీఐ కృషి చేస్తుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ నాయకులు కార్యకర్తలు సంసిద్ధం కావాలని, సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, నాయకులు నిమ్మల రాంబాబు, చెన్నయ్య, కొంగర అప్పారావు, మాజీ ఎంపీటీసీ ఉండ్రాతి రవి, నురా గురుమూర్తి. శాఖ కార్యదర్శిగా కోరం చంద్రశేఖర్ సహాయ కార్యదర్శిగా షణ్ముఖ చారి నల్ల మోసు నరసింహారావు కొత్త సురేష్ రెడ్డి వాసం యాదగిరి సర్ప శ్రీకాంత్ మడివి అజయ్ వెంకన్న నర్సిరెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు

## భద్రాద్రి రాముల వారి హుండీ ఆదాయం లెక్కింపు

### -రూ.1,13,23,178లు సమకూరిన ఆదాయం



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలోని హుండీలను గురువారం దేవస్థాన ఆవరణంలోని చిత్రకూట మండపంలో తెరిచి కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షణలో వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. ఈ సందర్భంగా ఎల్.రమాదేవి మాట్లాడుతూ ... శ్రీస్వామి వారి హుండీ ఆదాయం రూ.1,13,23,178లు వచ్చియని తెలియజేశారు.



ఇందులో 109 గ్రాముల బంగారం, 895 గ్రాముల వెండి, అదేవిధంగా విదేవీ కరెన్సీ అయిన యూఎస్ డాలర్స్ 298, సింగపూర్ డాలర్స్ 155, యూఏఈ థిరామ్స్ 30, ఆస్ట్రేలియా డాలర్స్ 85, ఖతర్ 1 రియల్, యూరోస్ 45, కెనడా డాలర్‌లు 20 సమకూరాయని వెల్లడించారు. హుండీలను చివరి సారిగా గత సంవత్సరం డిశంబర్ 30వ తేదీన లెకి ్కంచినట్లు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, ఎస్పీఎఫ్ పోలీసులు, సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు టెండర్లు పిలిచి ప్రూనింగ్ పనులు చేపట్టాలి




భద్రాచలం అర్భన్, ప్రభాతవార్త :

భద్రాచలం ఏజెన్సీలో తుని కాకు టెండర్లు పిలిచి ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల రెండవ పంటైన తునికాకు సేకరణ ఈ ప్రాంత ఆదివాసీలకు ఆదాయాన్ని సమకూరుస్తుందని, పిల్లాపాపలతో అడవి బిడ్డలు తునికాకు సేకరించుకొని ఆదాయాన్ని వెనకేసుకుంటారని అన్నారు. అలాంటి తునకాకు సేకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నేటికి కూడా టెండర్లు పిలవలేదని, ఇప్పటికైనా టెండర్లు పిలిచి అదును దాటకముందే ప్రూనింగ్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అత్యంత నాణ్య మైన తులికాకు లభ్యమవుతుందని, పనులు ఆలస్యం కావడం వలన నాణ్యత తగ్గుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తునికాకు సేకరణ పై దృష్టి సారించి టెండర్లు పిలిచి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మా రెడ్డి శివాజీ, సీతారామరాజు, వెంకన్న, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## దీవించమ్మ " శ్రీ ముత్యాలమ్మ తల్లి" -జాతర నాలుగవ రోజు అమ్మవారిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు







దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం గ్రామంలో తరతరలుగా వెలిసి ఉన్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర నాలుగవ రోజు గురువారం భారీ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈనెల 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు 9 రోజుల పాటు అమ్మవారి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసింది. కోరిన కోరికలను తీర్చే తల్లిగా పేరు గాంచిన శ్రీ ముత్మాలమ్మ అమ్మవారిని సుదూర ప్రాంతాల నుండి భక్తులు దుమ్ముగూడెం గ్రామం తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకుని, తమ కుటుంబాలను దీవించమ్మ శ్రీ ముత్మాలమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని మొక్కుకున్నారు. జాతర నాలుగవ రోజు అమ్మవారిని మూడు పూటలా భక్తులు నూతన పట్టువస్త్రాములతో, పూలమాలలతో అలంకరించి, దూపదీప నైవేద్యంతో మేళతాళాలు, డప్పువాయిదాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కనుకు కళాకారులచే స్వప్న సినీ డూప్స్ సినీ డాన్స్ హంగామా కార్యక్రమం చూపరులను ఆకట్టుకున్నాయి.

### -భక్తులు అధిక సంఖ్యలో తరలి రండి

శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైందని, అధిక సంఖ్యలో భక్తులు జాతరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించామని, సులభతరంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా ప్రత్యేక క్యూలైన్‌లు నిర్మించామని, త్రాగునీరు, మరుగుదొడ్లు నిర్మించామని, ప్రతి రోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న రేగా

చర్ల, ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం భద్రాచలం నియోజకవర్గ పర్యటన లో బాగంగా చర్ల మండలం లోని ఎదిర గుట్టల వద్ద ఉన్న సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 12 తారీకు నుండి జరగబోయే జాతరకు ఆహ్వాన పత్రిక ను ఆలయ పూజారి రేగా కాంతారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్, అజీజ్ తదితరులు ఉన్నారు.




## 12న నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 12న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో నేరుగా ఉపాధి కోసం మెడ్ ప్లస్, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు మరియు గిరిజన నిరుద్యోగ యువతకు ఐటిసి ప్రథమం సంస్థ ద్వారా బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణ లను రెండు నెలల ఉచిత భోజన వసతి తో పాటు శిక్షణ ఇప్పించి/స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్హతలు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా ఇన్ ఫార్మసీ, డిప్లొమా, పీజీ మరియు బీటెక్ చదివి ఉండవలెనని ఆయన అన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకి హాజరు కాగలరని, పూర్తి సమాచారం కొరకు 8179925586, 6302608905 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఆదివాసీలు ఉద్యోగ అవకాశాలను అందింపుచ్చుకోవాలి



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఐటీడీఏ ద్వారా నోటిఫికేషన్ విడుదలైన రైల్వే రిక్రూమెంట్ గ్రూప్ డి ఉద్యోగాలను కోయ ఆదివాసి నిరుద్యోగులు అందిపుచ్చుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్‌పి నాయకుడు మల్లు దొర కోరారు. గురువారం ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటైన సమావేశంలో మల్లు దొర మాట్లాడుతూ .. ఐటిడిఎ ద్వారా పొందే ఉద్యోగ ఫలాలను కోయ ఆదివాసి నిరుద్యోగులు అందిపుచ్చుకోవాలని పదోవ తరగతి పూర్తిచేసుకుని ఖాళీగా ఉంటున్న ఎస్టి నిరుద్యోగులకు మంచి అవకాశం వచ్చిందని అన్నారు. అధికారులు కూడా పారదర్శకంగా నిజమైన ఎస్టీకే ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరారు. సమావేశంలో కోరం బుర్రయ్య, పూనం సురేష్, రామచంద్రు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

డ్ కాసాని ఐలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ కాసాని ఐలయ్య సంతాప సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా ఐలయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. దేశంలో, రాష్ట్రంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలు, కార్మికులు, ఉద్యోగులు రైతాంగం సమస్యలను పట్టించుకో లేదని అన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడే విధంగా బడ్జెట్‌ను రూపొందించారని ప్రజా ప్రయోజనాలను విస్మరించారని అన్నారు. తెలంగాణ నుండి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న నిధులు రాబట్ట లేకపోయారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు పెంచుతూ కేంద్రం ఆమోదించిందని ఇది ఈ ప్రాంతానికి తీవ్ర నష్టమని అన్నారు. ఎం.బి. నర్సారెడ్డి, కే.బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, బి.బి.జి.తిలక్, వై.వెంకట రామారావు, డి.సీతాలక్ష్మి, జ్యోతి, జీవనజ్యోతి, రాఘవయ్య, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్, సిహెచ్ మాధవరావు, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ, కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నడికుడి గ్రామంలో నిక్షయ శిబిరం, స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ,కుష్టు వ్యాధి లక్షణాలు, ప్రారంభ దశలో నిర్ధారణ పరీక్ష యొక్క ప్రాముఖ్యత, పూర్తి కాలం చికిత్స పై అవగాహన కల్పించారు. అదేవిధంగా వ్యాధి బారిన పడిన వారిపట్ల వివక్షత చూపరాదనే సందేశాన్ని ఇస్తూ గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నడికుడి ఆరోగ్య ఉప కేంద్రం యొక్క ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, మెల్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఫిబ్రవరి 06, ప్రభాత వార్త :**
నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ ను గురువారం తనిఖీ చేసారు.ఈ సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్ లో బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గది, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ లను, గోడౌన్ వద్ద బందోబస్తును పరిశీలించారు. భద్రతా సిబ్బందితో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు ఉన్నారు.





ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## కలెక్టర్‌ను కలిసిన ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి

**ఖమ్మం ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ ను కలిసిన ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి (ఉమ్మడి ఖమ్మం జిల్లా) రామోజీ రమేష్, గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ డిఎస్పీ యు. వెంకన్న బాబు, ఇన్స్పెక్టర్లు సిహెచ్. శ్రీనివాసరావు, ప్రసాద రావు, ఏ ఎస్సై శ్రీనివాసరావు లు వున్నారు.

## రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్‌కు పెన్షన్లు మంజూరు చేయాలి

**ఆర్టీసీ ఎంప్లాయిస్‌ను ఆదుకోవాలని కమిషనర్‌కు కార్పొరేటర్ రాపర్తి శరత్ విజ్ఞప్తి**

**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 6, ప్రభాత వార్త:**



రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ కి పెన్షన్లు రేషన్ కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కమిషనర్ అభిషేక ఆగస్త్యకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ కి వచ్చే తక్కువ పెన్షన్ వల్ల వారికి గవర్నమెంట్ పెన్షన్ కి అర్హులను చేయాలని గురువారం కమిషనర్ ను కలిసి వారికి వచ్చే పెన్షన్ గురించి వివరించారు. ప్రభుత్వం నుంచి పెన్షన్ వచ్చే విధంగా చూడాలని కమిషనర్ విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. వారికి వచ్చే పెన్షన్ గురించి తెలుసుకొని కలెక్టర్ తో చర్చించి రిటైర్డ్ఆర్టీసీ కార్మికులకు కూడా పెన్షన్ వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బివి రావు 50వ డివిజన్ కి సంబంధించిన రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో కోర్టు కానిస్టేబుల్స్ పనితీరు భేష్

**జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**
పోలీస్ కానిస్టే బళ్ళు విధి నిర్వహణలో చూపిన పనితీరు బేస్ అని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ ప్రశంసించారు గురువారం జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ పబ్లిక్ ప్రాసిక్యుటర్లను ఈ సందర్భంగా సన్మానించారు, కీలకమైన రెండు వేరు వేరు హత్య కేసుల్లో నిందితులు నేను చేసిన నేరం నుండి తప్పించుకోకుండా ప్రాసిక్యూటర్ల తరఫున అభినందించారు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి కృష్ణమోహన్ (ఎస్సీ ఎస్టీ) ముదిగొండ, తిరుమలయపాలెం, పోలీస్ స్టేషన్లో కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు ఆదినారాయణ భద్రాద్రి, హోంగార్డు యూసుఫ్ అలీను కమిషనర్ సన్మానించారు మరో కేసులో భార్య హత్య కేసులో ముదిగొండ మండలం భాకాపురం తండాకు చెందిన సిఆర్పిఎఫ్ కానిస్టేబుళ్ల తేజోవతి ఉపేందర్ నాయక్ అతని తల్లి పద్మకు జీవిత ఖైదీ విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీర్పుర వెల్లడించారు, అదేవిధంగా తిరుమలాయపాలెం



మండలం చంద్రు తండాలో భూమి గొడవలు పాత కక్షల నేపథ్యంలో మధ్యలో ఉన్న విషయం కలిపి ముగ్గురుని హత్య చేసిన విషయం తెలిసిందే , ఈ కేసులో చంద్రు తండా కు చెందిన బోడ చిన్నాకు జీవిత ఖైదు విధిస్తూ అదరపు సెషన్ కోర్టు జడ్జి తీర్పునిచ్చారు ఈ నేపథ్యంలో వారిని సన్మానించిన కమిషనర్ భవిష్యత్తులో కూడా కేసుల నుండి నిందితులు తప్పించుకోకుండా ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపిఎస్ అధికారి రిత్విక్ సాయి గ్రామీణ ఏసీబీ తిరుపతిరెడ్డి ముదిగొండ కూసుమంచి ఇన్స్పెక్టర్లు మురళి, సంజీవ్, ఎస్సై జగదీష్ కూడా పాల్గొన్నారు

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించుట కోసం ఎంపిక శిబిరాలు నిర్వహణ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహణ**

**ఖమ్మం, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త**
జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుటకు ప్రత్యేక ఎంపిక శిబిరాలను ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 10న ఖమ్మం ఎన్.ఎస్.పి. క్యాంప్ రోడ్డులోని రోటరీ క్లబ్ లో, ఫిబ్రవరి 11న సత్తుపల్లి లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఫిబ్రవరి 12న మధిర రైతు వేదికలో, ఫిబ్రవరి 13న వైరా రైతు వేదికలో, ఫిబ్రవరి 14న పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం గురువైగూడెం రోడ్డు కూసుమంచి రైతు వేదికలో ప్రత్యేక ఎంపిక శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ఎంపిక శిబిరాలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతాయని అన్నారు. వయోవృద్ధులకు చేతి కర్రలు, వాకర్స్, వినికిడి యంత్రాలు, అలాగే శారీరక దివ్యాంగులకు అవసరమగు చార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, కాలిపర్, కృత్రిమ అవయవాలు అలింకో సంస్థ నిపుణుల సహకారంతో అర్హులకు అందజేయడం కోసం ఎంపిక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందుటకు 16 సంవత్సరాలు పైబడి 80 శాతం వైకల్యం ఉన్నవారు, వయో వృద్ధులు సంవత్సర ఆదాయం లక్షా 80 వేలు, శారీరక దివ్యాంగులు 2 లక్షల 70 వేలు ఆదాయం మించకుండా ఉండాలని, శిబిరానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, వయస్సు ధృవీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బి.పి.ఎల్. రేషన్ కార్డు, వైకల్యం ధృవీకరణ పత్రం వెంట తీసుకొని రావాలని, అర్హత వైకల్యం గల దివ్యాంగులు మాత్రమే హాజరు కావాలని, అర్హత లేని శారీరక దివ్యాంగులు, ఇతర కేటగిరి దివ్యాంగులు వచ్చి క్యాంపు వద్ద ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రియదర్శిని లో ఓరియంటేషన్ కార్యక్రమం

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:**




ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ వారిచే ఎ1బ్లాక్ చైన్, , బిగ్ డేటా 5జి మెటావర్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని గురువారం సంస్థ ప్రతినిధి డాక్టర్ కన్నెగంటి రమేష్ విద్యార్థినులకు ఎంప్లాయాబిలిటీ స్కిల్స్ ఇన్ సివిల్ సర్వీసెస్, స్టేట్ లెవెల్ కాంపిటీషన్స్ పై కావాల్సిన నైపుణ్యాలను విద్యార్థినులకు అందించారు. తమ సంస్థ యొక్క లక్ష్యం శక్తివంతం చేయడం మరియు విస్తరించడమని వివరించారు. విద్యార్థులు జీవితం లో ఒక కళ వుండాలి, ఆ కళ ను సాధించే దిశగా అడుగులు వేయాలని, ఆలోచనల పై స్పష్టత కలిగి వుండాలని, తమ సంస్థ విద్యార్థినులకు ఇష్టమైన అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల పై ఒక నెల రీసెర్చ్ ఇంటర్న్షిప్ అందించడం జరుగుతుందని, మరియు విద్యార్థినులకు రీసెర్చ్ పేపర్ రాసే విధంగా కావాల్సిన నైపుణ్యాలను నేర్పడం జరుగుతుందని, లక్ష్యం సాధించాలని కసి వుండాలని,విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి శారీరక, భావోద్వేగ, మేధో, ఆర్థిక, ఆధ్యాత్మిక దృఢత్వాన్ని కలిగి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ అవకాశాన్ని కల్పించిన సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ సంస్థ ప్రతినిధి కృతజ్ఞతలు తెలిపారు, సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ అనేది మానవ భద్రతను ప్రోత్సహించడం వివిధ భద్రతా సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి సారించిన పరిశోధన విధాన సంస్థ, మానవ భద్రతపై సమగ్రమైన అవగాహనను పెంపొందించు కోవడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ సంస్థ తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ , అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమ కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కళాకారులకు కేంద్ర బిందువు ఎన్7 స్టూడియోస్

**తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల**

**ఖమ్మం ఫిబ్రవరి 6, ప్రభాత వార్త:**



కళాకారులకు కేంద్ర బిందువు గా ఎన్7 స్టూడియోస్ ఖమ్మంలో అందుబాటులో ఉందని, కళాకారుల ఆటకు పాటకు చిరునామా ఎన్7 స్టూడియోస్ రికార్డింగ్ సెంటర్ ఉండటం అభినందనీయమని తెలంగాణ సాంస్కృతిక శాఖ(టి ఎస్ ఎస్)చైర్మన్ డాక్టర్ జి.వి వెన్నెల అన్నారు. ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ ఎదురుగా ఉన్న స్టూడియోస్ను గురువారం ఆమె సందర్శించారు. సందర్భంగా స్టూడియోలో గద్దర్ ఫోటోకి పూలమాల వేసి నివాళులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి ఎస్ ఎస్ చైర్మన్ వెన్నెల మాట్లాడుతూ.. కళాకారులకు ఏ సమస్య వచ్చినా వారికి అందుబాటులో ఉండి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నందిగామ రాజ్ కుమార్ జానీ,దగ్గుపాటి రమా దేవి, స్టూడియో టీమ్ సభ్యులు అరవింద్,శ్యామ్, సాయి,వాసు,రవి, అక్బర్,భవాని,కిరణ్,ప్రవీణ్, టి ఎస్ ఎస్ సారథి కళాకారులు, గిద్దె రామ్ నర్సయ్య,యష్ పాల్,పమ్మి రవి, మిమిక్రీ సుధాకర్,డప్పు శ్రీను,,భద్ర,అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## అసాంక్రమిక వ్యాధుల చికిత్స కేంద్రం ని ప్రారంభించిన కలెక్టర్

ఖమ్మం ఫిబ్రవరి 6, ప్రభాత వార్త:



జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన (ఎన్ సి డి క్లినిక్ ) అసాంక్రమిక వ్యాధుల చికిత్స కేంద్రం ను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమం లో బాగంగా బి పి , షుగర్ క్యాన్సర్ తో బాధపడుతున్న వారిని ముందుగానే గుర్తించి చికిత్స అందించాలని, తదుపరి ఫిజియో థెరపీ కేంద్రం ,క్యాన్సర్ బాధిత సేవా కేంద్రం (పాలియేటివ్ కేర్) ను పరిశీలించి పేషంట్స్ కు అందుతున్న వైద్యసేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి డాక్టర్ కళావతి బాయి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సైదులు, ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ కిరణ్, , ఆర్ ఎం ఓ.రాంబాబు రామారావు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించుట కోసం ఎంపిక శిబిరాలు నిర్వహణ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహణ**

ఖమ్మం, ఫిబ్రవరి 06, ప్రభాత వార్త:

జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుటకు ప్రత్యేక ఎంపిక శిబిరాలను ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 10న ఖమ్మం ఎన్.ఎస్.పి. క్యాంప్ రోడ్డులోని రోటరీ క్లబ్ లో, ఫిబ్రవరి 11న సత్తుపల్లి లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఫిబ్రవరి 12న మధిర రైతు వేదికలో, ఫిబ్రవరి 13న వైరా రైతు వేదికలో, ఫిబ్రవరి 14న పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం గురువైగూడెం రోడ్డు కూసుమంచి రైతు వేదికలో ప్రత్యేక ఎంపిక శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ఎంపిక శిబిరాలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతాయని అన్నారు. వయోవృద్ధులకు చేతి కర్రలు, వాకర్స్, వినికిడి యంత్రాలు, అలాగే శారీరక దివ్యాంగులకు అవసరమగు చార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, కాలిపర్, కృత్రిమ అవయవాలు అలింకో సంస్థ నిపుణుల సహకారంతో అర్హులకు అందజేయడం కోసం ఎంపిక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండపర్తి రమేష్ తీవ్రంగా గాయపడగా అతని తండ్రి కొండపర్తి సమ్మయ్య చారి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఈమేరకు సమ్మయ్య చారి చిత్రపటానికి పుట్ట మధు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ కాటారం మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్, ఉపాధ్యక్షులు వూర వెంకటేశ్వర రావు, మందల లక్ష్మారెడ్డి, బాసాని రవి, పొట్ల ఎల్లయ్య, జక్కు శ్రవణ్, వంగల రాజేంద్రచారీ, తైనేని సతీష్, చీమల వంశీ, కాటారపు రాజమొగిలి, మేడిగడ్డ దుర్గారావు, చకినాల ప్రశాంత్, అట్టెం పోచయ్య, ఎండి సిరాజ్, ఎండి మున్నా, గంట సమ్మయ్య, పోడేటి లింగయ్య, రాజు పటేల్, బొడ్డు సుధాకర్, రామిళ్ల రాజు, జాగిరి అచన్, మంతుర్తి రాజకుమార్, అనుమల రమేష్, బోడ తిరుపతి, చందా శ్రీనివాస్, ఒలపు శ్రీనివాస్, బొడ్డు మధూకర్ తదితరులు ఉన్నారు.



# బిసీలకు అన్యాయం చేసేందుకు కుట్ర..!

**-ముస్లీం బిసీలు ఎక్కడి నుండి వచ్చారు..?**

**-ఓబిసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసల రాజేంద్రప్రసాద్**

కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



ముస్లీం బిసీలు ఎక్కడి నుండి వచ్చారని ఓబిసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసల రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలో బిజేపి ముఖ్య కార్యకర్తల సమావేశం బిజేపి మండల అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బిసీ డిక్లరేషన్ సభ నిర్వహించిందని తెలిపారు. స్థానిక సంస్థల్లో బిసీలకు 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఇప్పటికి సంవత్సరం గడిచిందన్నారు. రాష్ట్రంలో 3కోట్ల70లక్షల మంది జనాభా ఉండగా, బిసీల జనాభా కోటి 64లక్షల 9వేలు ఉన్నట్లు చెప్పారు. 10వాతం ఉన్న ఓసీల జనాభా 15.89లక్షలు పెరిగిందని, ఇది ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. అసెంబ్లీలో బిసీ కులగణనపై బిజేపి ఎమ్మెల్యేలు పాయల్ శంకర్‌ను మాట్లాడనీయకుండా కాంగ్రెస్ మంత్రులు అడ్డుపడ్డారని అన్నారు. రాష్ట్రంలో మొత్తం ముస్లీం మైనారిటీల జనాభా 12.56శాతమని, అందులో 10శాతం బిసీల్లో చూపిస్తున్నారని అన్నారు. బిసీలు పాలనకు పనికరారని, రెడ్డిలే పాలకులవుతారని, బిసీలకు పాలించే అర్హతలేదని, వారు స్థానానికి చేరుకోలేరంటూ గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసీలకు 42శాతం సీట్లు ఇస్తామని, ఇతర పార్టీల్లో కల్పిస్తారా అని ప్రశ్నించే రేవంత్ రెడ్డికి అసలు బిసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. బిసీలకు 50శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని కనీసం ప్రకటించడం లేదు ఎందుకన్నారు. ఈడబ్ల్యూసీ రిజర్వేషన్‌లు కాపాడుకునేందుకే ఓసీల జనాభా 15.89లక్షలుగా చూపెట్టారని అన్నారు. బిసీ, ఎస్సీ, ఎస్టీ జనాభా తగ్గిందని, అదే సమయంలో ఓసీల జనాభా 15.89లక్షలు పెరిగిందన్నారని ఇది ఎలా సాధ్యమన్నారు. బిసీలకు రిజర్వేషన్‌లు తగ్గించి వారికి అనేక రంగాల్లో అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. ముస్లీం బిసీలు ఎక్కడి నుండి వచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వర్గానికి మాత్రమే మేలుచేసేలా బిసీలను అణగదొక్కే కుట్ర చేస్తుందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం 12లక్షలు ఆదాయం ఉన్నవారికి ఆదాయ పన్ను మినహాయించారని, అందులో అధికంగా ఉన్నది బిసీలేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ మంత్రులు ముఖ్యమంత్రికి భజన చేస్తున్నారన్నారు. మంత్రి పదవిని కాపాడుకోవడంపైనే వారి దృష్టాంతా బిసీల సంక్షేమం గురించి వారికి శ్రద్ధ లేదన్నారు. కులగణన సర్వేతో బిసీలకు లాభం జరిగేది లేదన్నారు. కేవలం కులగణనపతో కాంగ్రెస్ పార్టీ దేశంలో రాజకీయంగా లబ్ది పొందాలనే ఆలోచన తప్పితే బిసీలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి వారిక లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసీలను మోసం చేయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా బొందపెట్టడం ఖాయమన్నరు. ఓట్ల కోసం బిసీలకు అన్యాయం చేయాలని చూస్తే రాబోయే రోజుల్లో బిజేపి పార్టీ ఓబిసీ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్, ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల కార్యదర్శి బొంతల రవీందర్ ముదిరాజ్, నాయకులు ఇంజాపూరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్లభూపాలపల్లి రహదారికి మోక్షం ఎప్పుడు

మల్హార్ రావు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో గురువారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ.తాజొద్దీన్ మాట్లాడుతూ మా నాయకుడు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జి పుట్ట మధుకర్ తన హయాంలో మండల ప్రజల చిరకాల వాంఛ అయిన తాడిచర్ల నుండి కిషన్ రావు పల్లె మీదుగా భూపాలపల్లి వరకు రహదారి నిర్మాణం కోసం ఎంతో కృషి చేసి మంథని నుండి తాడిచేర్ల వరకు రోడ్డు, మానేరు పై వంతెన నిర్మించి కిషన్ రావు పల్లి వరకు రోడ్డు పూర్తి చేసి ఫారెస్ట్ అనుమతులు తీసుకురావడం జరిగిందని రోడ్డు నిర్మాణం చేపడుదాం అనే లోపు ఎలక్షన్లు రావడం జరిగిందని ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత శాసన సభ్యులు,మంత్రి వర్యులు భూపాలపల్లి రహదారి నిర్మిస్తామని హామీ ఇచ్చి ప్రజలను నమ్మించి వాళ్ళ ఓట్లతో గెలిచి మంత్రి పదవిలో కొనసాగుతున్న ఇప్పటికీ 14నెలలు గడుస్తున్న తమ హామీని నెరవేర్చకుండా ప్రజలను ఎంత కాలం మోసం చేస్తారని వారు ప్రశ్నించారు.ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే మాజీ శాసన సభ్యులు పుట్ట మధు కు పేరు వస్తదనే దురుద్దేశంతో ఇంకా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారు అని విమర్శించారు. సుమారు 5కోట్ల రూపాయలు వెచ్చించి తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేని ఎడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీ అబద్ధపు వాగ్దానాలను ప్రజాక్షేత్రంలో ఎక్కడికక్కడ ఎండకడతం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్,మాజీ సర్పంచ్ సుంకరి సత్తయ్య,మాజీ ఎంపీటీసీ రావుల కల్పన,గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమనేని మధుసూదన్ రావు,నారా రమేశ్ నాయకులు మల్కా రాజేశ్వరరావు,నారా సమ్మయ్య,బోంతల రమేశ్, మల్కా కిషన్,కామ శంకర్,తిక్క వినయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఉక్కు పరిశ్రమ సాదించే వరకు పోరాటం ఆగదు

**-సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య**

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర విభజనలో ఇచ్చిన బయ్యారం ఉక్కుపరిశ్రమ హామి సాదించే వరకు తమ పోరాటం ఆగదని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. గురువారం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేకం అని కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని మండిపడ్డారు. ఎరువుల రాయితీలో 16,900 కోట్లు, ఆహార భద్రతా రాయితీలలో 14,454కోట్లు, గ్రామీణ ప్రాంతాల విద్యుత్ రాయితీలలో 9910కోట్లు, గ్రామీణాభివృద్ధి రాయితీలలో 50518కోట్లు, ఆవాస యోజన గృహనిర్మాణ పథకంలో 293కోట్లు, పట్టణాభివృద్ధిలో 4835కోట్లు తగ్గించారని అన్నారు. ఉపాధిహామి పథకంలో 30కోట్ల మంది పనిచేస్తుండగా వారికి 15కోట్ల జాబ్‌కార్డులు ఉన్నాయని 2.50లక్షల కోట్ల నిధులు అవసరం ఉండగా కేవలం 86వేల కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విడియే క్రమంలో వెనుకబడిన తెలంగాణ అభివృద్ధికి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. బయ్యారంలో ఉక్కు సహజ వనరులలో నాణ్యత లేదని కేంద్రప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. రాబోయే కాలంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం సిపిఎం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, అలువాల వీరన్న, కందునూరి శ్రీనివాస్, కుంట ఉపేందర్‌లు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు అనడం సరికాదు..

## .రైతుల కేసుకు కాంగ్రెస్ నేతలకు సంబంధం లేదు

*టేకులపల్లి, ఫిబ్రవరి 6 , ప్రభాతవార్త:*



టేకులపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టారని కాంగ్రెస్ నేతలను బనయించడం సరైనది కాదని టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య దేవా అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.....మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియకు ఎమ్మెల్యే కావడం కాంగ్రెస్ పార్టీ బిక్షనే అని ఉన్నారు. టేకులపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టారని, ఆరోపించడం సరికాదని ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన వారే కాంగ్రెస్ పార్టీని రకరకాలుగా అంటున్నారని ఇది సరైది కాదని అన్నారు. కేసుల పాలైన వ్యక్తి గురించి మండల ప్రజలకు తెలుసని,అమాయక గిరిజనులను మోసం చేస్తూ అమాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మండలంలో ప్రముఖ వ్యక్తిగా చలామణి అవుతున్న అతని మీద రౌడీషీటర్ ఉంటే దానిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య రద్దు చేపించారని, అటువంటి వ్యక్తి ని పట్టుకొని అక్రమంగా కేసులు పెట్టారని బనయించడం సబబు కాదని అన్నారు. ఈ కేసుల పాలైన వ్యక్తి పై గతంలో మాజీ ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ బండ్ల లాక్కెళ్ళ కేసులు పెట్టుకున్నారని, ఇది మండల ప్రజలకు అందరికి తెలుసని అన్నారు. అనేక పార్టీలు మారిన వ్యక్తిని వెనుక వేసుకుని రావడం సరైనది కాదని బీఆర్ఎస్ నేతలకు అర్థం కావాలని అన్నారు. నేడు కష్టపడి పండించుకున్న రైతులకు మోసం చేస్తుంటే ఆ పెద్దమనిషిని వెనకేసుకుని రావడం విడ్డూరంగా ఉందని అన్నారు. మొక్కజొన్న పంట రైతులు బానోత్ హరి,బానోత్ గణేష్,అజ్మీరా నరేష్,కుర్ర మంగిలాల్ ,గుగులోత్ హనుమ మాట్లాడుతూ..... మేము వేసుకున్న మొక్కజొన్న నష్టం వచ్చిందని, ఇంకో పంట వేసుకుందామనుకున్నా కుదరలేదని, మొక్కజొన్న విత్తనాలు ఇచ్చిన కంపెనీవారిని, టేకులపల్లి మండలం చెందిన లక్కీనేని సురేందర్ అడగడం జరిగిందన్నారు, నష్టపరిహారం 20,000 చొప్పున ఇస్తామని, చెప్పి పలమార్లు తిప్పుడంతో స్థానిక కాంగ్రెస్ నేతల వద్దకు వెళ్లామని, అనంతరం టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, మాకు మొక్కజొన్న నష్టపోయారని అందజేస్తే కేసులు విత్ డ్రా అయితామని తెలిపేమని అన్నారు. దీంతో ఈనెల 17 నుంచి 20 లోపు 4 లక్షలు మా గ్రామ పంచాయతీకి చెందిన ఓ వ్యక్తి వద్ద ఉంచారని దీంతో కేసు రాజీ పడ్డామని మొక్కజొన్న రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, ఇస్లావత్ రెడ్యానాయక్, వాక్కుడుతు పుణ్యా నాయక్, శివ, బండ్ల రజిని, ధర్మయ్య గౌడ్, మోకాళ్ళ పోషాలు, బానోత్ శంకర్, ఇది గణేష్, రవి, సర్దార్, పాల్గొన్నారు.

# క్షయ, కుష్టి వ్యాధులపై అవగాహన...

*టేకులపల్లి, ప్రభాతవార్త*



:టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి, కొత్త తండా(జీ) పంచాయతీలోని మంగ్యా తండా లో క్షయ, కుష్ట వ్యాధులపై స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలోని వైద్య బృందం గురువారం అవగాహన కల్పించారు. ఈ మేరకు స్క్రీనింగ్ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ కొరకు నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ మాట్లాడుతూ....వ్యాధి అనేది ఎవరికైనా రావచ్చని అవగాహనే ముఖ్యమని క్షయ, కుష్ట వ్యాధులు పూర్తిగా తగ్గడానికి మంచి చికిత్స అందుబాటులో ఉందని ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన ఉచిత నిర్ధారణ వ్యాధి పూర్తిగా తగ్గేంతవరకు ఖరీదైన ఉచిత మందులు ప్రభుత్వ సిబ్బంది ద్వారా అందజేయబడతాయని అన్నారు. ప్రాథమిక స్థాయిలోనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని వ్యాధి ఉంటే వెంటనే మందులు వాడటం వల్ల ఎటువంటి అంగవైకల్యం లేకుండా బయటపడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ గోపి లాల్ డాక్టర్ మహమ్మద్ సుమయ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, ఇల్లందు టీబీ యూనిట్ అధికారి శంకర్ సూపర్వైజర్లు నాగు బండి వెంకటేశ్వర్లు పోరండ్ల శ్రీనివాస్ కౌసల్య సింగ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ హారిక పంచాయతీ కార్యదర్శి శ్రీ చైతన్య ఏఎన్ఎంలు కమల సుజాత ఆశా కార్యకర్తలు తార లక్ష్మి వీరమ్మ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తతో ఉండాలి...పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

*.టేకులపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*



వ్యాధుల పట్ల అప్రమత్తతో ఉండాలని, ప్రతి వ్యక్తి వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని టేకులపల్లి మండల వైద్యాధికారి కందుల దినేష్ ప్రజలకు అవగాహన కల్పించారు.తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ప్రాంతీయ హాస్పిటల్ కి చెందిన సంపూర్ణ సురక్ష కేంద్రం వారు ఈరోజు సులానగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో అడ్వకసి సమావేశం నిర్వహించారు. స్టేక్ హోల్డర్స్ కి,నెట్ వర్క్ ఆపరేటర్స్ కి, కీ పాపులేషన్ కి హెచ్ఐవి ఎయిడ్స్ హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, క్షయ వ్యాధి, సిఫిలిస్ మరియు సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. డాక్టర్ దినేష్ మాట్లాడుతూ.... ఆరోగ్యమే మహాభాగ్యం అని వ్యాధులు వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఆసుపత్రి మెట్లు ఎక్కకుండా ఉండాలంటే ప్రతి వ్యాధిపై అవగాహన కలిగి క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవర్చుకోవాలని కోరారు. హెచ్ఐవి ప్రధానంగా అసురక్షిత లైంగిక సంబంధాల ద్వారా, కలుషితమైన సూదులు సిరంజీల ద్వా రా, కలుషితమైన రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా, హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు సోకుతుందని అన్నారు .హెచ్ఐవి మానవుని రోగ నిరోధక శక్తి మీద దాడి చేసి రోగ నిరోధక శక్తిని హరించి వేయడం వల్ల మనిషి అనేక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, మనలో చాలామందికి హెచ్ఐవి స్థితి తెలియదు కాబట్టి ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా చేసే హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని ఆరోగ్యకంమైన జీవితాన్ని గడపవచ్చు అని తెలిపారు. అలాగే హెచ్ఐవి సోకిన వ్యక్తిని వివక్షపూరితంగా చూడటం చట్టరీత్యా నేరం అని రోగి పట్ల ప్రేమపూర్వకంగా వ్యవహరించాలని కోరారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించుకోవడానికి ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రమణారెడ్డి,డీపీఎం సత్య కుమార్, ఐసీటీసీ కౌన్సిలర్ కే శ్రీనివాస్, డి ఎస్ ఆర్ ఐ కౌన్సిలర్ యాకస్వామి, పంచాయతీ కార్యదర్శి పవిత్ర, అంగన్వాడి సూపర్వైజర్ నిర్మల, సంపూర్ణ సురక్ష మేనేజర్ ప్రియాంక, ప్రమీల కృష్ణవేణి రచన, జిఎన్ఎం లు, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు స్వర్ణ చైతన్య పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ముఖ్యమంత్రితో భేటీ అయిన ఎస్టి ఎమ్మెల్యేలు



*ఇల్లందు, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆదివాసి, గిరిజన సమస్యలపై గురువారం హైదరాబాదులో ఎస్టీ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని రహదారులు, ఇందిరమ్మ ఇల్లు, బోరు బావులు, విద్యుత్ సౌకర్యం, పోడు భూములకు పట్టాలు తదితర సమస్యలను పరిష్కరించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన సీఎం అన్ని సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జార ఆదినారాయణ, తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

### వెంకన్న కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..



*..టేకులపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:*

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోలారం గ్రామానికి చెందిన ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు జటంగి వెంకన్న కుటుంబానికి ఐఎఫ్టియు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో 7550 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్మికుల పోరాటాలకు ఎందుకనో వెంకన్న కృషి చేశారని, ప్రతి కార్మికుడికి ఐఎఫ్టియు అండగా ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మూడు బిచ్చు, నాయకులు కణతాల అన్నాజీ, మాడే వెంకటేశ్వర్లు, పోలవరం గ్రామపంచాయతీ వర్కర్స్ బానోత్ భీముడు, బాదావత్ రమేష్, తాటి ప్రవీణ్, వాంకుడు సతీష్ పాల్గొన్నారు.

### టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ వెంకట్ రాజయ్యు గెలిపించండి...

*.టేకులపల్లి, ప్రభాతవార్త:*

స్కూటో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ వెంకట రాజయ్యను గెలిపించాలని స్కూటో జేఏసీ జిల్లా కన్వీనర్ టిఆర్ సింగరేణి డిప్యూటీ మేనేజర్ సునీల్ కోరారు. ఈ సందర్భంగా గురువారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు.నల్గొండ వరంగల్ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా స్కూల్స్ కాలేజెస్ యూనివర్సిటీస్ టీచర్స్ ఆర్గనైజేషన్(స్కూటో) ప్రొఫెసర్ వెంకట్ రాజయ్యను గెలిపించాలని ఆయన కోరారు. అన్ సేవ్ కాన్సిట్యూషన్, సేవ్ డెమోక్రసీ, సేవ్ గవర్నమెంట్ ఎడ్యుకేషన్ అనే నినాదంతో ముందుకు వెళుతున్నారాని తెలిపారు. అందులో భాగంగానే నాలుగు దశాబ్దాలుగా విద్యారంగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు ఆయన ముందుకు వెళుతునన్నారని అన్నారు. ఉపాధ్యాయునిగా సామాజిక రాజకీయ ఉద్యమకారునిగా రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన ఉద్యమ నేపథ్యం ఉన్న మూడు జిల్లాల ఉపాధ్యాయులకు సుపరిచితుడుగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ వెంకట్ రాజయ్యకు నిలబడి ఒక్క అవకాశం ఇచ్చి టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శాసనమండలికి పంపిస్తే మీ పక్షాన పోరాటం చేస్తూ అనేక సమస్యలపై మండలిలో గళం విప్పుతానని తెలిపారు.

# సీఎం రేవంత్‌రెడ్డి,మంత్రులకు పాలాభిషేకం

## ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే...

కామేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్‌లో మాజీ మంత్రి రామ్‌రెడ్డి వెంకటరెడ్డి విగ్రహం సెంటర్‌లో మండల బీసీ సెల్, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రుల ప్లెక్సీలకు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ నిర్వహించిన సమావే శంలో వారు నాయకులు మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే సామాజిక, ఆర్థిక కులగణన ఎంతో ప్రతి ష్టాత్మకంగా నిర్వహించి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి తీర్మానించినందుకు, అలాగే ఎన్నో సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ బిల్లు చేయకుండా బీజేపీ, బీఆర్‌ఎస్ డ్రామాలకు తెర తీస్తూ ఎంతో సాహసోపేతంగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు రేవంత్‌రెడ్డి ప్రజాపాలన క్యాబినేట్‌కు కృతజ్ఞత పూర్వకంగా బీసీ, ఎస్సీ సెల్ శ్రేణులు సంతోషంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి బాణాసంచాలు కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, మండల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాయభారపు కవిరాజు, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్డ వేణు, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు బావుసింగ్, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ధరావత్ అనురాధ, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలోత్ ప్రేమ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, బొడ్డు లక్ష్మీనారాయణ, మండల నాయకులు, అన్ని గ్రామాల గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు అన్ని గ్రామాల బీసీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, మాజీ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల యూత్ కాంగ్రెస్, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, మండల మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి...

## స్థానిక సంస్థల ఎన్నికలలో దామాషా ప్రకారం సీట్లను కేటాయించాలి...

## గ్రామ స్థాయి నుంచి సంఘం బలోపేతానికి చర్యలు

## ఏకగ్రీవంగా గ్రామ కమిటీలు ఎన్నిక

కామేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



కామేపల్లి మండల పరిధిలోని తాళ్ళగూడెం, పింజరమడుగు, పొన్నెకల్లు, బండిపాడు, మర్రిగూడెం గ్రామాలలో అఖిలభారత వడ్డెర సంక్షేమంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సాంధ్యంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులను గురువారం ఎన్నిక చేశారు. ప్రత్యేక సమావేశం నిర్వహించి అందరి సమక్షంలో ఏకగ్రీవంగా వారిని ఎన్నుకోన్నారు. మర్రిగూడెం గ్రామంలో అధ్యక్షులుగా రాయల జగన్నాథం, ఉపాధ్యక్షులుగా చలన్ల వీరన్న, తాళ్ళగూడెం బాధ్యులుగా రాజజేంద్ర, పింజరమడుగులో ఎస్. వెంకన్న, ఎస్. అంజయ్య, రాయల కోటయ్య, బండిపాడు గ్రామంలో చల్లా రవిని బాధ్యులుగా ఎన్నుకోన్నారు. అదే విధంగా పొన్నెకల్లు గ్రామంలో అధ్యక్షులు దండుగుల నాగయ్య, ఉపాధ్యక్షులుగా సిహెచ్ నాగేశ్వర రావును ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య, మండల అధ్యక్షులు రాయల వీరన్న, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీరాములు, ఉపాధ్యక్షులు చల్లా వీరన్న, సహాయ కార్యదర్శులు బి. ఎల్లయ్య, డి. నాగేశ్వరరావు, సిహెచ్ రమేష్, వి. సూర్యనారాయణ, ఎస్. మల్లయ్య, కోశాధికారి బి. శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులు బి. ఎల్లయ్య, రాజు, ప్రచార కార్యదర్శి సిహెచ్ రవిలు పాల్గొన్నారు. వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చాలని, రాబోవు ఎన్నికలలో దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో సీట్లను కేటాయించాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. హైదరాబాద్‌లో త్వరలో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

కామేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి మామ మెట్టు బిక్షామ్రెడ్డి, సోమనబోయిన సైదులు ఇటీవల మృతి చెందారు. గురువారం నిర్వహించిన వారి దశదినకర్మలో ఇల్లదు మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియా హరిసింగ్ పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి బీఆర్‌ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, వడియాల కృష్ణారెడ్డి, బోడేపూడి వీరప్రతాప్, బట్టు శంకర్ నాయక్, పుచ్చకాయల బాబు, మూడ్ కృష్ణప్రసాద్ నాయక్, అజ్మీరా రాజు, జాటోత్ లూసి, బత్తుల పుల్లయ్య, బత్తుల వెంకటస్వామి, తూము బాబు, కన్నమాల రాంబాబు, అజ్మీర రాకేష్, చిప్పలపల్లి శ్రీనివాసరావు, కొదుమూరి వెంకటేశ్వర్లు, ఆదూరి ప్రసాద్, గంపెనపల్లి అనంతరాములు, సతీష్, బత్తుల వెంకన్న, లకావత్ రమేష్, తేజావత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి -మాస్‌లైన్ నాయకులు అమర్లపూడి రాము

దమ్మపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు ఇచ్చి ప్రభత్వం తమ గౌరవాన్ని నిలుపుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులికి, మాఫియాలకు, రైడీలకు, గూండాలకు సవాలుగా తన కలాన్ని నమ్ముకొని బ్రతుకుతూ నిజాయతీగా, నిర్భయంగా తెల్లారేసరికి ప్రజల ముందుకు వార్తలు తీసుకువెళ్తున్న విలేకర్లకు ప్రభుత్వాలు హామీలు ఇవ్వడమే కాని అమలు చేయడం లేదన్నారు. నాయకులు పదవులు పొంది లబ్ది పొందుతున్నారు తప్ప వారికి ఎలాంటి ఇండ్ల స్థలాలు కాని, ఇండ్లు కాని, ప్రమాదభీమా ఇన్సూరెన్స్ కాని ఏ ప్రభుత్వాలు ఇవ్వడం లేదని అన్నారు. ఎలాంటి పారితోషకాలు తీసుకోలేని జీవన్మరణంగా బ్రతుకుతున్న పాత్రికేయులకు రాష్ట్ర మంత్రులు తక్షణమే స్పందించి ఇళ్ళ స్థలాలు వెంటనే అమలు చేయాలని కోరారు. లేకుంటే మాస్‌లైన్ ఆధ్వర్యంలో పోరాటాలు ఉదృతం చేస్తామని అన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్ళిన బాధితునికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం ఎల్‌ఓసి చెక్కును అందజేశారు. మండల పరిధిలోని మందలపల్లికి చెందిన కలకోని వెంకటరామయ్య హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య తెలుసుకున్నారు. అదే విధంగా వినాయకపురంకు చెందిన ఉప్పల చిట్టిబాబుకి సర్జరీ చేయవలసి ఉండగా వారి ఆర్థిక పరిస్థితి గమనించి వెంటనే ప్రభుత్వం ద్వారా రూ.2.50లక్షల ఓల్‌ఓసిని మంజూరి చేసి బాధిత కుటుంబానికి జారె అందజేశారు.

## మోటర్ సైకిల్ పై నుంచి పడి వ్యక్తి మృతి



కారేపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

మోటర్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తి రోడ్డుపై పడి మృతి చెందిన ఘటన కారేపల్లి మండల పరిధిలోని పేరుపల్లి జమాలపల్లి గ్రామాల మధ్య రహదారిపై చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లందు మండలం చల్లసముద్రం గ్రామపంచాయతీ వేములవాడకు చెందిన కల్తి విజయ్ బుధవారం రాత్రి కారేపల్లి మండలం జమాలపల్లికి వైపు మోటర్ సైకిల్ వస్తున్నాడు. మూలమలుపు వద్ద మోటర్ సైకిల్ అదుపు తప్పి రోడ్డు పడిపోయాడు. ఈప్రమాదంలో విజయ్‌కు తలకు బలమైన గాయమై అక్కడి అక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంఘటన స్థలాన్ని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం చేరుకోని మృతదేహాన్ని ఇల్లందు ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజారాం తెలిపారు.

# వైరా మున్సిపాలిటీలో పరిధిలో నిర్భంద పన్నుల వసూళ్ళు ఆపాలి

**మున్సిపాలిటీ పేరుతో విలీన గ్రామాల పేదలకు పన్నుల భారం తగ్గించాలి**

**సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్**

**మున్సిపాలిటీ కమీషనర్ వేణుకు వినతి**



వైరా,ఫిబ్రవరి06,ప్రభాతవార్త: వైరా చుట్టుప్రక్కల ఉన్న ఐదు గ్రామాలు లాలాపురం, పల్లిపాడు, దుద్దెపూడి, సోమవరం, గండగలపాడు గ్రామాలను మున్సిపాలిటీ పేరుతో వైరాలో కలపడం వలన పేద మధ్యతరగతి ప్రజలకు పన్నుల భారం తప్పా అదనంగా వచ్చిన ప్రయోజనం ఏమి లేదని కొత్తగా ఏర్పాటు అయిన మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధిచేయాల్సింది పోయి ప్రజలపై పన్నుల భారం మోపడం సరైన పద్ధతి కాదని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ విమర్శించారు. గురువారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో ఇంటి పన్నుల భారం తగ్గించాలని, స్థానిక సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ ప్రజాప్రయోజనాలను గురించి ఆలోచించకుండా రాజకీయాల కోసం పాలకులు చూస్తున్నారని, ఇంటి గదులు, ఇంటి నిర్మాణ వైశాల్యంతో పని లేకుండా రెండు గదులు ఉన్న చిన్న చిన్న ఇళ్ళకు కూడా వేల రూపాయలు ఇంటి పన్ను వసూళ్ళు చేస్తున్నారని విమర్శించారు. పార్టీ ఆధ్వరనయంలో గతంలో నిరసన వ్యక్తం చేసినప్పుడు మున్సిపాలిటీ అధికారులు సర్వే చేసి ఇంటి పన్నులను తగ్గించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పి మళ్లీ పాత పద్ధతిలో ఇంటి పన్ను వసూలు చేయడం సమంజసం కాదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తిగా ఉన్న అంతర్గత రోడ్లు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, అలాగే ఖాళీ స్థలాల్లో ఉన్న పిచ్చి మొక్కలనుతొలగించాలని, కెవిసిఎం కళాశాల వెనుక ఏరియాలో వీధిలైట్లు ఏరానపటు చేయాలని, రాజశేఖర్‌నగర్ రోడ్డు వెడల్పు పేరుతో స్థానికులు ఇంటి నిర్మాణం కూల్చడం ఆపాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ వెంటనే స్పందించి మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం మున్సిపాలిటీ కమీషనర్ వేణుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు మచ్చా మణి, పారుపల్లి కృష్ణారావు, మల్లెంపాటి రామారావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్‌పాషా, గుమ్మా నర్సింహారావు, కామినేని రవి, సంక్రాంతి పురుషోత్తం, కురుగుంట్ల శ్రీనివాసరావు, అమరనేని కృష్ణ, రుద్రాక్షల నరసింహాచారి, పాపగంటి రాంబాబు, పాసంగులపాటి చలపతిరావు, మచ్చా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జిఎం (మార్కెటింగ్) కు ఘన సన్మానం

ఇల్లెందు అర్బన్, ప్రభాత వార్త:



సింగరేణి సంస్థలో ఉద్యోగ విరమణ పొందుతున్న జియం (మార్కెటింగ్) డిఆర్. ప్రసాద్ ను గురువారం ఏరియా జియం విసం కృష్ణయ్య, ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ముందుగా జియం (మార్కెటింగ్) డిఆర్. ప్రసాద్ సిహెచ్పి, కోయగూడెం ఓసిని సందర్శించారు. రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గుని రవాణా చేయాలని సూచించారు. అనంతరం ఏరియా జియం మాట్లాడుతూ జియం (మార్కెటింగ్) డిఆర్. ప్రసాద్ సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అంకితభావంతో పని చేసి అందరిమన్ననలను పొందారని, ఆయన శేష జీవితం సుఖమయంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, ఏజియం (ఐఇడి) యం. గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) జివి. మోహనరావు, డిజియం (సివిల్) రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, అధికారులు నాగరాజు నాయక్, దిలీప్ కుమార్, సుధాకర్, కె. రామదాసు, శివ వీరకుమార్ పాల్గొన్నారు.

## బీటీ రోడ్లకు నిధులు మంజూరు పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



కారేపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్. తండా గేట్ రెల్కాయల పల్లి .జైత్రం తండా . బజ్జ తండా తండా .గ్రామపంచాయతీలో సుమారు 8 కోట్ల రూపాయలు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గురువారం మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వం నుండి వివిధ గ్రామాలకు మరిన్ని బీటీ రోడ్లు మంజూరు అవుతాయని జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ఒక్కరికి అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు గతంలో కంటే అనేకమంది లబ్ధిదారులకు అందుకున్నట్టు తెలిపారు ఈ. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు. తొగర్ శ్రీను. మద్దిబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## మార్కండేయ దేవాలయంలో ఘనంగా రథోత్సవ వేడుకలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

చౌటుపన్పల్‌లోని శ్రీశ్రీశ్రీ మార్కండేయ దేవస్థానంలో 39వ వార్షిక బ్రహ్మోత్సవాలు, శ్రీశ్రీశ్రీ భద్రావతీదేవి భావనారుషి స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీశ్రీశ్రీ భద్రావతి దేవి భావనారుషి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మమాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. వందలాది మంది మహిళా భక్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నుంచి ప్రత్యేక జలాన్ని బిందెల్లో తీసుకెల్లి ఆలయంలో శతఘటాభిషేకం నిర్వహించారు. రాత్రి ప్రత్యేక వాహనంలో ఉత్సవ మూర్తులను ప్రతిష్టింపజేసి పట్టణ పురవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహా-వెంకటలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి గోశిక బావనారుషి-దివ్య దంపతులు, మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, ఆలయ ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, ఉపాధ్యక్షులు బడుగు సుజాత నర్సింహా, సహాయ కార్యదర్శి వనం హరిక్రిష్ణ, కోశాధికారి సుంచు రాజు, గోశిక పూర్ణచందర్, రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, అప్పం జనార్ధన్, నోముల శ్రీలత రఘునాథ్, ధర్మకర్తలు కందగట్ల భిక్షపతి, బడుగు మాణిక్యం, బడుగు లక్ష్మయ్య, చిక్క నర్సింహా, గోశిక అంజయ్య, బడుగు శ్రీరాములు, గోవిక విఠలేశ్వర్, గుర్రం వెంకటేశం, గోశిక స్వామి, బాల్యం వెంకటాచల పతి, గోశిక కరుణాకర్, వనం ధనుంజయ్య, గుర్రం పాండురంగం, బడుగు ప్రకాష్, బడుగు బాలరాజు, గోశిక పురుషోత్తం, గోశిక బాలరాజు, భాస్కర్, వనం భాస్కర్, బాలనర్సింహా, గోశిక వినయ్‌కుమార్, బత్తుల యశ్వంత్, సుధాకర్, రాజు, నర్సింహా, బడుగు సావిత్రి, కోనం వినోద, గోశిక రవి, బడుగు కృష్ణ, గుర్రం ప్రభాకర్, గంజి నర్సింహులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ఆర్థిక సామాజిక దోపిడీపై పోరాటమే కమ్యూనిస్టుల లక్ష్యం



కారేపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

సమాజంలో జరుగుతున్న ఆర్థిక దోపిడీకి,సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడటమే కమ్యూనిస్టులు కర్తవ్యం సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర పిలుపునిచ్చారు సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ రాచర్ల శేఖరం 22వ వర్ధంతి పార్టీ మండల కమిటీ సభ్యులు అజ్మీర శోభన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు ఈ. సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్,శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతుందని పాలకులు చెబుతున్న ఇంకా మహిళలపై అత్యాచారాలు, పరువు హత్యలు,అగ్రకుల దురహంకారం జరుగుతున్నాయని విమర్శించారు. కార్మికుల శ్రమదోపిడి దీనిలో భాగమే ఎనిమిది గంటల పని దినాన్ని ఉల్లంఘించడం ఈ పని దినంపై కార్పొరేట్ శక్తుల వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక ఆర్థిక దోపిడీకి నిదర్శనాలని వీటిని పాలకులు సమర్థిస్తున్నారని తెలిపారు..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగం,ఉపాధి హామీ,విద్య వైద్య రంగాలు, నిరుద్యోగ సమస్య పరిష్కారం వాటికి నిధులు సరిపోను కేటాయించలేదని అన్నారు. భీమా రంగంలో 100 విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు,ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ,ప్రైవేటీకరణ లాంటివి కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని విమర్శించార. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులను తగ్గించడం కోసం అనేక రకాల ఆంక్షలు పెట్టి పేదలకు అన్యాయం చేస్తున్నదని వీటికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటం నిర్మించడం కమ్యూనిస్టుల నేటి కర్తవమని అలా ఉధృతమైన పోరాటాలకు సిపిఎం పార్టీ పిలుపునిస్తున్నదని కే నరేంద్ర పేర్కొన్నారు. రాచర్ల శేఖరు స్తూపం ముందు జెండాను పార్టీ సీనియర్ నాయకులు పోతురాజు చందర్రావు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వల్లే బోయిన కొండలరావు,సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్, పార్టీ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య,ఎరిపోతు భద్రయ్య, భారతలక్ష్మి సురభి నరేష్,మాలోత్ హనుమ, రాచర్ల రాంబాబు,మాలోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పనికి ప్రతిరూపం సామాజిక ఆరోగ్య

చౌటుప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

వైద్య ఆరోగ్యశాఖలో గత 30 ఏళ్ల సుదీర్ఘంగా ఉత్తమ సేవలు అందించిన బడుగు శ్రీరాములు పనికి ప్రతిరూపంగా నిలిచారని పలువురు వక్తలు పేర్కొన్నారు. చౌటుప్పల్ పట్టణానికి చెందిన బడుగు శ్రీరాములు ఇటీవల వైద్య ఆరోగ్య శాఖలో సామాజిక ఆరోగ్య అధికారిగా విరమణ పొందిన సందర్భంగా బుధవారం విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నలపరాజు లింగయ్య, అధ్యక్షులు గట్టు సుధాకర్, ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాద్‌లు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం అంకిత భావంతో ఆరోగ్య సేవలు అందించిన మహోన్నత వ్యక్తి శ్రీరాములు అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్యంను వారి చెంతకు తీసుకెళ్లి వారి గుండెల్లో సుస్థిర స్థానం పొందిన శ్రీరాములును ఈ ప్రాంత ప్రజలు మరువలేరన్నారు. శ్రీరాములు మాట్లాడుతూ ఉన్నతాధికారుల పర్యవేక్షణతో నిమిత్తం లేకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉద్యోగ ధర్మాన్ని పాటించేందుకు నిరంతరం పాటుపడ్డానన్నారు. ప్రతి ఒక్కరు సైతం ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలారం రాజు, గంగాపురం సత్యనారాయణ, సభ్యులు నిమ్మల యాదగిరి, కైరంకొండ లక్ష్మణ్, మెగావత్ పరమేష్, గట్టు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ ను బీసీ సమాజం క్షమించదు

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్



సత్తుపల్లి ఫిబ్రవరి 6 ప్రభాత వార్త

గడిచిన 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలన లో బీసీలను అణిచివేసిన విధానాన్ని బీసీ సమాజం మరిచిపోదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు స్థానిక సత్తుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇటీవలన కాంగ్రెస్ పార్టీ కులగణన ను అసెంబ్లీలో ఆమోదించటంతో యావత్ తెలంగాణ బీసీ ప్రజానీకం సంతోషంగా ఉందని దేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులాలవారీగా జనాభా లెక్కలను తీయటం సంతోషకరమని ఆయన అన్నారు. అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పిస్తానని చెప్పటం శుభ పరిణామం అని ఆర్థికంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలు వెనుకబడి ఉన్నారని ,ఈ సమాజంలో వారు కూడా ఆత్మగౌరవంతో జీవించాలని మొట్టమొదటిసారిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు బీసీలకు రిజర్వేషన్లను తీసుకువచ్చారని ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిందని వారు శ్రీనివాస్ తెలిపారు. కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను అణిచివేసే కుట్రలో భాగంగా 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 21 శాతాన్ని తగ్గించిన దుర్మార్గమైనటువంటి ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. ఈనాడు బలహీన వర్గాల ఉన్నత కోసం కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తా ఉంటే ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ బిజెపిలు మాత్రం దాన్ని అడ్డుకునేటువంటి ప్రయత్నం చేస్తా ఉన్నాయని, ఎన్నడు బీసీల గురించి మాట్లాడినటువంటి కల్వకుంట్ల కవిత కూడా బీసీల ఆర్థిక స్థితిగతులపై ఆర్టికల్స్ రాయటం హాస్యాస్పదమని శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ బీసీ సమాజం చాలా చైతన్యం కలిగిన వారిని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం బీసీలను అణచివేసిన విధానాన్ని మర్చిపోరని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రాజకీయ రిజర్వేషన్ అందిస్తానన్నందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, సీనియర్ బీసీ సంఘ నాయకులు వినుకొండ కృష్ణ, సుబ్బారావు, రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు వీరివాడ నాగభూషణం ఎన్ ఐ ఎస్ యు విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అరవపల్లి సందీప్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్, మానుకోట ప్రసాద్, దుస్తా వెంకటేశ్వర్లు, పాపారావులతో పాటు గా పెద్ద సంఖ్యలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో పూజలు చేసిన కొత్వాల



పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:

మండలంలోని జగన్నాధపురంలో ఉనసన శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి )లో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసారు. ఈ నెల 10 తేదీన పెద్దమ్మ గుడి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట, దాత నూతక్కి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్మించిన కళ్యాణ మండపం, అన్నదాన సత్రంల ప్రారంభోత్సవానికి సంబందించిన పూజా కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆర్. టి. ఏ సభ్యులు బాధర్ల జోషి, బానోత్ బాలాజీ, మాలోత్ నందా నాయక్, కొండం పుల్లయ్య, దేవా, ఆరుద్ర వెంకన్న, బాధర్ల నాగేశ్వరరావు, మహిపతి శ్రీను, కుమార్, నూతక్కి శ్రీనివాసరావు, గంధం వెంగళరావు, జనార్ధన్ రెడ్డి, గంధం పెద్ద రామయ్య, గంధం సోమయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసే వారిపై కొరడా...

కామేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

ఇల్లందు మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి చచరిత, గ్రేడ్ 3 కార్యదర్శి ఈ.నరేష్‌కుమూర్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ కార్యాలయం పరిధిలోని కామేపల్లి మండలంలో లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసే వారికి గురువారం నోటీసులను జారీ చేశారు.లైసెన్స్‌లు లేకుండా రైతుల వద్ద నుండి క్రయ విక్రయాలు జరుపుతున్న వ్యాపారులకు నోటీసులను అందజేశారు.నోటీసులు పొందిన వారం రోజులలోగా లైసెన్స్‌లకు అప్లై చేయకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ ఎన్.శ్రీనివాసరావు, సిబ్బంది చాగర్ల లక్ష్మయ్య, మునీర్, సదానందం, కే.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఆహారం అందించిన దాత



పెనుబల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి గురువారం మండల పరిధిలోని గర్భిణీలకు నిర్వహించే వైద్య పరీక్షలకు విచ్చేసిన గర్భిణీలకు ఆహారం అందించాలనే సదుద్దేశంతో విఎం. బంజర్‌కు మిట్టపల్లి సత్యనారాయణ గురువారం మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలకు విచ్చేసిన గర్భిణీలకు ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, లంకాసాగర్ పీహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ సౌమ్య, డాక్టర్ ధరణి, సిహెచ్‌ఓ పూలమ్మ, ఎంపిహెచ్‌ఈఓ శ్రీనివాస్, పీహెచ్‌ఎన్. సుగుణదేవి, ఫార్మసిస్ట్ కృష్ణవేణి, ఎల్‌టి. కిరణ్, శ్రీనివాస్, ఎంపిహెచ్‌ఏ కరీం, ఎంపిహెచ్ వరలక్ష్మి, శాంతమ్మ, కుమారి, ఆశా వర్కర్లు కవిత తదితరులు పాల్గొన్నారు. దాతృత్వం చాటుకున్న మిట్టపల్లి సత్యనారాయణను ఈ సందర్భంగా సిబ్బంది, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

పెనుబల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో బుధవారం రాత్రి దారా ఉపేందర్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి 34 టిక్కీలు (17 క్వింటాళ్ళు) రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీస్‌లు పట్టుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



కల్లూరు, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన కులగణన సర్వేలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గురువారం కల్లూరు మెయిన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి పాలొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి




కల్లూరు, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు గత నాలుగు నెలలుగా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆసుపత్రి కార్మికులు ఏఐటియూసి ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించి తెలంగాణవైద్య విధాన పరిషత్ వైద్యశాల నందు హెడ్‌నర్స్ రమాదేవి, యూడిసి మధులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు,ఏఐటియూసి మండల నాయకులు దామాల దయాకర్‌రావు, కార్మికులు వంశీ, సురేంద్ర, వి. నాగమణి, కోటేశ్వరి, బి. నాగమణి, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం వివాహ కుటుంబానికి రైస్ వితరణ

కల్లూరు, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త



సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దంపతుల ఆదేశాల మేరకు నిరుపేద ముస్లిం కుటుంబానికి సహాయార్థం మండల యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసా శ్రీకాంత్‌లు 100 కేజీల బియ్యాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్‌రావు, యాసా శ్రీకాంత్, షేక్ బాజి, సత్యాల సాయి, నంద, కిషోర్, షేక్ రహమత్, సుబ్బారావు, షేక్ ఇర్షాద్, షేక్ రజియా సుల్తానా, సయ్యద్ హసీనా, షేక్ షకీల్, షేక్ అమేనా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ ఇన్సూరెన్స్ అందజేత

బయ్యారం,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:



బయ్యారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులుగా సభ్యత్వం కలిగి ఉన్న వారికి ఇచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్ డబ్బులను ఇటీవల బయ్యారం గ్రామ పంచాయతీకి చెందిన కుంట రాజబాబు మరణించడంతో వారికి రూ.50వేల గ్రూప్ ఇన్సూరెన్స్ డబ్బులను గురువారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి చేతుల మీదుగా రాజబాబు భార్య కుంజ బాయమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, సహకార సంఘం సీఈవో అనూష, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనకు కృషిచేయాలి

**-మరిపెడ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రవి**



మరిపెడ,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:

ప్రభుత్వ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి నులిపురుగులను నిర్మూలిద్దామని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి గుగులోతు రవి అన్నారు. గురువారం మరిపెడ ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 10న జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవంలో భాగంగా మండల పరిధిలోని 1-19మధ్య వయసు ఉన్న 20893మంది పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలను వెయడం జరుగుతుందన్నారు. నులిపురుగులు ఉన్న పిల్లలు తరుచుగా కడుపునొప్పి, ఆకలి మందగించడం, చదువుపై శ్రద్ధతగ్గడం, రక్తహీనత, బరువు తగ్గడం, ఎదుగుదల లేకపోవడం వంటి లక్షణాలు కనిపించడం జరుగుతుందన్నారు. నులిపురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత అనీమియా ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణమూర్తి, ఎంపిడివో కనకదుర్గ, ఎంఈవో గాదె అనితాదేవి, ఎంపివో సొంలాల్, టీచర్స్, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణ, పద్మ, లక్ష్మి, ఆచార్యులు, అంగన్వాడి సూపర్ వైజర్, కార్యదర్శులు, ఆశాలు, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు



మహబూబాబాద్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:

మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, డిటిఎఫ్ మహబూబాబాద్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, డోర్నకల్ పోలీసుల ఆధ్వర్యంలో డోర్నకల్‌లోని హూన్యతండా, బోడ హట్యతండా, మహబూబాబాద్ మండలంలో గురువారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఏడుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి 10మంది ముద్దాయిలపై కేసులు నమోదు చేయడంతో పాటు 46లీటర్ల సారాయి, 250కిలోల బెల్లం 1ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి వెయ్యి లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేశారు. కేసులు నమోదైన వ్యక్తులను తహశీల్దారు ఎదుట బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు జి.చంద్రశేఖర్, అశోక్, కిరిటి, డోర్నకల్ పోలీసులు పాల్గొన్నారు.

## సేవలందించిన దివ్యాంగుల సంఘానికే పార్కింగ్ లీజ్ ఇవ్వాలి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో వాహనాల పార్కింగ్ లీజును దివ్యాంగుల అభివృద్ధి కోసం ఎక్కువ సేవలందించిన దివ్యాంగుల సంఘానికే ఇవ్వాలని టిడిజెఏసి చైర్మన్ పి.వి చలమయ్య వెల్లడించారు. గురువారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో పార్కింగ్ లీజు విషయమై ఎన్పిఆర్డి, ఎస్ఆర్డిఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతి పత్రం అందచేసారు. ఈ సందర్భంగా టీడీజేఏసీ చైర్మన్ పివి చలయ్య మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా టిడిజెఏసి ఆధ్వర్యంలో వివిధ వ్యాపార నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహిస్తూ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయిస్తూ దివ్యాంగుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తున్నమన్నారు. అనేక సేవా రంగాలలో ముందుండి వారిలో ఆత్మస్థైర్యాన్ని, మనోధైర్యాన్ని కల్పిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలిచేలా చైతన్యవంతం చేస్తున్నామన్నారు. దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపేందుకు ఏ ఏ సంఘాలు ఎక్కువగా కృషి చేస్తున్నాయో వారి డేటాను తమరికి అందించామన్నారు. నిత్యం దివ్యాంగుల అభివృద్ధి కోసం సేవలు అందిస్తున్న దివ్యాంగుల సంఘాలను గుర్తించి పార్కింగ్ లీజు అవకాశాన్ని కల్పించాలని కోరారు. కలెక్టర్కు వినతి పత్రం అందించిన వారిలో ఎస్ ఆర్ డి ఎస్ చైర్మన్ గడ్డం రాంబాబు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలి...



కామేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలలో ప్రకటించిన 6గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ గురువారం డిమాండ్ చేశారు.హామీలను నెరవేర్చాలని రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20న నిర్వహిస్తున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.ఈ సమావేశంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు షేక్ ఖాసీం, వై.ప్రకాష్, పి.లక్ష్మక్క, పి.మోహన్‌రావు, షేక్ సుబహాన్, వివి రావు, డివిజన్ కమిటీ సభ్యులు కోయల శ్రీను, షేక్ ఖాసీంఖాన్, శ్రీనివాసరెడ్డి, కిషన్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టినో కలిసిన ఫత్తే మహమ్మద్

కామేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్ గురువారం మర్యాదపూర్వకంగా



కలిశారు.ఈ సందర్భంగా పలు ప్రజా సమస్యలను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్ళగా ఆయా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన 6గ్యారంటీలను అమలు చేస్తుండటం పట్ల డిప్యూటీ సీఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

## ఎన్జీఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

ఈ నెల 9వ తేదీన సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం ( రావెళ్ల సత్యనారాయణ భవనం)లో జరుగనున్న 26వ నెల నెలా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. గురువారం స్థానిక ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో విలేకరులతో ఎటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్, కంటి సమస్యలతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ సి.భారవి ఎండి, డిఎం (జీర్ణ కోశ వ్యాధి వైద్య నిపుణులు), డాక్టర్ గుడిపూడి రాజేష్ ఎంబీబీఎస్(చెవి, ముక్కు, గొంతు వ్యాధుల వైద్యనిపుణులు), డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ మెడిసిన్), డాక్టర్ సుబ్బారావు (ప్రముఖ వైద్యులు) రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కెవి రామిరెడ్డి, కట్టెకోల వెంకన్న పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. అజయ్ తండ గ్రామంకు చెందిన దివ్యాంగుడు చంద్రరావు నేలకొండపల్లి లో ఏర్పాటు చేసుకున్న పండ్ల దుకాణం ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడి జెఏసి చైర్మన్ పివి చలమయ్య, సభ్యులు కొరివి వీరన్న, వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి, పుల్లయ్య, బాబు, బిక్షం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర పర్వం గా రామయ్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం లో గురువారం నిత్య కళ్యాణం నేత్ర పర్వంగా కొనసాగింది. ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించారు అనంతరం ఆరాధన, సేవా కాలం నిత్యబలి హరణ తదితర పూజాది కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి కంకణ ధారణ,యోక్త్రా ధారణ గావించి నిత్య కళ్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా బేడ మండపంలో నిర్వహించారు దీనిలో పదుల సంఖ్యలో దంపతులు పాల్గొని నిత్య కళ్యాణాన్ని జరిపించుకున్నారు. తదుపరి మూలవిరాట్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు లడ్డూ ప్రసాదాలను అర్చకులు అందజేశారు.

## కోటి దాటిన రాములోరి ఉండి ఆదాయం

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయములోని ఉండి లెక్కింపు కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగినది. గత సంవత్సరం డిసెంబర్ 31వ తారీఖు నుండి గురువారం ఉదయం వరకు 37 రోజులకు గాను స్వామివారి ఉండి లెక్కించగా రూ.1,13,23,178/ నగదు తో పాటు 0.109 గ్రాముల బంగారం, 0.895 గ్రాముల వెండి లభించినది. ఉండి లెక్కింపు కార్యక్రమము దేవస్థానం కార్యనిర్వహణాధికారి రమాదేవి ఆధ్వర్యంలో పగడ్బందీ బందోబస్తు నడుమ నిర్వహించడం జరిగినది.ఇట్టి లెక్కింపు కార్యక్రమం దేవస్థాన ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో లెక్కించడం జరిగింది. వరుస పండగల సందర్భంగా భక్తులు రాక పెరగడంతో స్వామివారి ఆదాయం గా పెరిగినట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పదకాలే వచ్చే ఎన్నికల్లో గెలుపుకు నాంది

### -బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసిఆర్ చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వచ్చే ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు నాంది అని భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. గురువారం భద్రాచలం నియోజకవర్గ పర్యటనలో భాగంగా దుమ్ముగూడెం మండలం లోని తురుబాక, డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి, పర్ణశాల ఎంపీటీసీ పరిధిలోని తూరుబాక, బి.కొత్తగూడెం, సింగవరం, దంతెనం,బండిరేవు గ్రామ పంచాయతీల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి అదికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలియజేయాలని, అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు ఎప్పటికీ గుర్తుండి పోతుందని, ఈ రాష్ట్రంలో ప్రతి కుటుంబం కూడా ఏదో ఒక రూపంలో సంక్షేమ పదకా లను పొంది ఉన్నదని, ప్రతి గ్రామంకి కూడా అభివృద్ధి ఫలాలు అంది ఉందని, ఆ అభివృద్ధి సంక్షేమం ప్రజలు ఎప్పటికీ మరచిపోరని అన్నారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల పల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ, వాసురాజు,దుమ్ముగూడెం బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కోకన్వీనర్ ఎండి జానీ పాషా, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్లు బొల్లి వెంకట్రావు, కాలవ పూర్ణయ్య, మాజీ సర్పంచ్ లు కాటిబోయిన వెంకటేశ్వర్లు, సోడే కొండయ్య, భూక్యా చందు, పార్టీ చర్ల ,భద్రాచలం కన్వీనర్లు దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, పార్టీ సీనియర్ నాయకులు తునికి కామేష్, జోగా బుజ్జి, దామెర్ల శ్రీనివాసరావు, వాగే వెంకటేశ్వరావు, జుంజూరి జయసింహ,మడకం భూపతి, పార్టీ లీగల్ సెల్ అడ్వకేట్ కొత్త మల్లేష్, గంట్ల సురేష్, అల్లాడి వినయ్, మహిళా నాయకులు మోతుకూరి జాన్సీ, దేగల రజిని, కాలవ రామలక్ష్మి, కార్యకర్తలు అత్యదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్ని ఆటుపోట్లు వచ్చినా స్థిరంగా నిలబడటం అభినందనీయం

**- వార్తా పత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జడ్జి భానుమతి**

**- వార్తా క్రికెట్ టోర్నమెంట్ టీషర్టుల ఆవిష్కరణ**

**- పాల్గొన్న వార్తా రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 6 - ప్రభాతవార్త:**





ప్రస్తుత పోటీ ప్రపంచంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా కానీ స్థిరంగా నిలబడటం అభినందనీయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి భానుమతి అన్నారు. కొత్తగూడెంలోని ఓ ఫంక్షన్ హాల్లో వార్తా పత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్కు సంబంధించిన జెర్సీల ఆవిష్కరణలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ జెర్సీలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ... వార్తా దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అయితే జుడీషియల్ టీమ్ కూడా ఉందని, న్యాయశాఖ తరపున టీమ్ పాల్గొంటుందని చెప్పారు. ఈ సందర్భంగా క్రికెట్ పోటీల్లో పాల్గొనే అన్ని టీములకు ఆల్‌ది బెస్టు చెప్పారు. 29 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా వార్తా దినపత్రికకు ఆల్‌ది బెస్టు చెప్పారు. ఇప్పటి వరకు మనం పాత్రికేయ రంగంలో ఎన్నో దినపత్రికలు చూశామని, అవి ఒకటి రెండేళ్ల కనపబడి ఆ తర్వాత కనుమరుగవు తున్నాయని, కానీ 29 సంవత్సరాల పాటు అదే ఒరవడితో ఎలాంటి రాజకీయ ఒత్తిడిల కు గురికాకుండా, ఎన్ని ఆటుపోట్లు వచ్చినా కానీ స్థిరంగా నిలబడటం అభినందనీయమని అన్నారు. ఇన్ని సంవత్సరాల నా అనుభవంలో ఇంత మంచి పత్రికను చూడలేదని అన్నారు. ఇంకా ఎన్నో సంవత్సరాలు ప్రజలకు సేవలు చేస్తూ ముమ్మందుకు సాగాలన్నారు. విలువలతో కూడిన వార్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిజాలను నిర్భయంగా రాయడంలో వార్తకు సాటి ఎవరూ లేరని కొనియాడారు. అనంతరం వార్తా పత్రిక రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం మాట్లాడుతూ... వార్తా పత్రిక ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది వార్షికోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. కొత్తగూడెం స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ దిగ్విజయంగా జరుగుతోందని అన్నారు. టోర్నమెంట్లో పాల్గొనే జట్లకు అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు. వార్తా పత్రిక తరపున జెర్సీలను కూడా అందజేయడం జరుగుతోందని అన్నారు. ఆర్థిక భారం పడినా కానీ అదే ఉత్తేజం, ఉత్సాహంతో క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నామని అన్నారు. వార్తా టీమ్ సమిష్టి కృషితో ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగుతోందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎం జాగు వెంకటరత్నం జన్మదిన వేడుకలను నిర్వహించారు. అన్ని ఆర్సీలకు చెందిన విలేఖరులు ఆయనకు శాలువ కప్పి సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి





జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేయించిన కేక్‌ను కట్ చేయించి స్వీట్లు తినిపించారు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమంలో సింగరేణి అధికారి పాలడుగు శ్రీనివాస్, ఖమ్మం జిల్లా బ్యూరో ఇంచార్జి ఆకుతోట ఆదినారాయణ, టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్, కల్లోజి శ్రీనివాసరావు, జిల్లా స్టాఫర్ శంకర్, ప్రత్యేక ప్రతినిధి మొహినుద్దీన్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, వార్తా స్టాఫ్ రిపోర్టర్ గుద్దేటి రమేష్‌బాబు, వార్తా విలేఖరులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ దొంగతనం కేసులో అసలేం జరుగుతోందో..?

### ప్రభుత్వ కార్యాలయ అవరణలో వస్తువులకే రక్షణ లేనప్పుడు సామాన్య మానవుడు పరిస్తితి ఏమిటి..?

**ములకలపల్లి ఫిబ్రవరి ప్రభాతవార్త :**



జనవరి 17 న అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను తహశీల్దార్ కార్యాలయ అధికారులు సీజ్ చేసి కార్యాలయ ఆవరణలో ఉంచారు. ఆ ట్రాక్టర్ దొంగతనానికి గురైన విషయంలో తహశీల్దార్ పోలీసు లకు పిర్యాదు చేసిన విషయంలో నేటికీ పురోగతి కనిపించక పోగా అసలు ఇసుక ట్రాక్టర్ దొంగతనం కేసులో ఏం జరుగుతుంది అన్న అనుమానం కలుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంచిన వస్తువులకు రక్షణ లేనప్పుడు సామాన్య మానవుడి పరిస్తితి ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ఇసుక రవాణా కేసులో రెవిన్యూ అధికారులు సీజ్ చేసిన ట్రాక్టర్ అపరాధ రుసుం చెల్లించి ట్రాక్టర్ యజమాని తీసుకుపోయినట్లు పోలీసుల వాదన. ఈ విషయమై తమ దగ్గర ట్రాక్టర్ యజమాని చెల్లించిన అపరాధ రుసుము తాలూకు ఆధారాలు ఉన్నట్లు పోలీసులు చెపుతున్నారు. ఇదే విషయంలో రెవిన్యూ అధికారులు చెపుతున్న మాటలు వేరుగా ఉన్నాయి . ట్రాక్టర్ దొంగతనానికి గురైందని జనవరి 20 న పిర్యాదు చేస్తే ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని తహశీల్దార్ కార్యాలయం ఆరోపిస్తోంది. పోలీసుల దగ్గర ట్రాక్టర్ యజమాని రెవిన్యూ కార్యాలయానికి అపరాధ రుసుం తాలూకు రశీదు ఉన్నట్లు తెలుపగా దాన్ని తహశీల్దార్ పుల్లారావు కొట్టిపారేశారు. 20న ట్రాక్టర్ దొంగతనానికి గురైనట్లు స్వయంగా తానే పిర్యాదు చేస్తే జనవరి 30 న ట్రాక్టర్ యజమాని రుసుం చెల్లించిన రశీదు తీసుకు వచ్చినట్లు తెలిపిందన్నారు. తమ కార్యాలయ ప్రమేయం లేకుండా, తమ సూచనలు లేకుండా, తాము అదేశించకుండా రుసుము ఎవరికి చెల్లించారు..? రిలీజ్ ఆర్డర్ ఎవరిచ్చారో కూడా పోలీసులు తెలుసుకోవాలన్నారు. తాము పిర్యాదు చేసిన దగ్గర నుంచి ట్రాక్టర్ ఆచూకీకోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

## హాస్పిటల్ కార్మికుల కడుపు మాడుస్తున్న ప్రభుత్వం

### -సిఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి కార్మికుల ధర్నా

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలంప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు గత ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా వాళ్ల కడుపులు మాడుస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారుల చర్యలను నిరసిస్తూ ఏరియా హాస్పిటల్ ముందు శానిటేషన్ ,పేషంట్ కేర్ ,సెక్యూరిటీ సిబ్బంది ముకుమ్మడిగా హాస్పటల్ గేటు ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బి. నర్సారెడ్డి మాట్లాడుతూ హాస్పటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చే అరకొర వేతనాలు కూడా సక్రమంగా సకాలంలో ఇవ్వకపోవడం వలన వారి ఆర్థిక పరిస్థితి మరింత దిగజారి అప్పులు కూడా దొరకక ఇంటిలో ఉన్న వస్తువులను తనకా పెట్టుకుని జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఇంటి అద్దెకట్టలేక పిల్లల స్కూలు ఫీజులు కట్టలేక నిత్యవసర వస్తువులు ఇచ్చే కిరాణాల్లో ఇవ్వకపోవడం వలన ఏమి చేయాలో పాలు పోని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. గత ప్రభుత్వం లో కూడా ఇదే విధానం కొనసాగినప్పటికీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఏమాత్రం మార్పు లేకపోవడం వలన వారి జీవితాల అగమ్య గోచరంగా మారాయని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు కార్మికుల జీతభత్యాల విషయంలో కలగజేసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ నెల 15వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానికంగా ఉన్నటువంటి పిఓ, జిల్లా కలెక్టర్లు చొరవ చూపి వీరి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలనికోరారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సిబ్బంది ముదిగొండ రామకృష్ణ కు వినతి పత్రం అందించారు. కార్మికుల ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను అధికార దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏఐటీయూసీ నాయకులు ఎం.శివాజీ, సిఐటియు నాయకులు అజయ్ కుమార్, రాఘవయ్య, హాస్పటల్ కార్మిక సంఘ నాయకులు రమ, రమేష్ , తదితరులు పాల్గొన్నారు.